వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 13

మంగళవారం, అక్టోబర్ 10, 2023

నేడు రాష్ట్రానికి షా.. ఆదిలాబాద్‌లో జనగర్జన సభకు హాజరు

హైదరాబాద్, అక్టోబరు 9: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మంగళవారం రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఎన్నికల షెడ్యూలు సోమవారం వెలువడిన నేపథ్యంలో అమిత్ షా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల ప్రచారవ్యూహం, అభ్యర్థుల ఎంపికపై ఆయన రాష్ట్రపార్టీ ముఖ్యులతో సమీక్ష నిర్వహించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 1.45 గంటలకు అమిత్‌షా ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. ఆదిలాబాద్‌కు హెలికాప్టర్‌లో బయలు దేరి మధ్యాహ్నం 2.35 గంటలకు చేరుకుంటారు. అక్కడి డైట్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన జనగర్జన బహిరంగ సభలోపాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు బేగం పేట చేరుకుంటారు. సికింద్రాబాద్‌లోని ఇంపీరి యల్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సులో పాల్గొంటారు.

నవంబర్ 3	నవంబర్ 30	డిసెంబర్ 3
నోటిఫికేషన్	పోలింగ్	ఫలితాలు

ఎన్నికలొచ్చాయ్..

- ఐదు రాష్ట్రాల్లో ఎలక్షన్లు..
- లోక్‌సభకు 'సెమీ ఫైనల్స్'..
- మిజోరం, ఛత్తీస్‌గఢ్ (తొలివిడత)లలో నవంబర్ 7న..
- ఛత్తీస్‌గఢ్ (రెండో విడత), మధ్యప్రదేశ్ నవంబర్ 17..
- రాజస్థాన్‌లో నవంబర్ 23న పోలింగ్
- ఐదు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు, ఫలితాలు డిసెంబర్ 3నే..
- ఐదు రాష్ట్రాల్లో మొత్తం 16.14 కోట్ల మంది ఓటర్లు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి
- ఉచితాలు, నగదు చేరవేతను అరికట్టేందుకు తనిఖీలు
- ఎన్నికల వ్యయంపై నిఘా
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

న్యూఢిల్లీ/ హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు నామినేషన్ల స్వీకరణ మొదలుకానుంది. అదే నెల 30 పోలింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం తెలంగాణతోపాటు మరో నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. వచ్చే ఏడాది మొదట్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు సెమీఫైనల్‌గా భావిస్తున్న తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరం శాసనసభలకు ఎన్నికల ఏర్పాట్లు, ఇతర వివరాలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎలక్షన్ కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ సోమవారం ఢిల్లీలో మీడియాకు వెల్లడించారు.

2

రాష్ట్రంలో ఒకే దశలో..

వచ్చే ఏడాది జనవరి 16వ తేదీతో ముగిసే తెలంగాణ అసెంబ్లీలోని 119 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ ఈసారి ఒకే విడతలో జరుగనుంది. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తారు. నామినేషన్ దాఖలుకు నవంబర్ 10 ఆఖరు తేదీగా నిర్ణయించారు. నవంబర్ 13న దరఖాస్తుల పరిశీలన చేపడతారు. ఉపసంహరణకు నవంబర్ 15 వరకు గడువు ఇస్తారు. అదే నెల 30న రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఒకేసారి పోలింగ్ జరుగుతుంది. మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో, మిగతా మూడు రాష్ట్రాల్లో ఒకే విడతలో పోలింగ్ పూర్తికానుంది. ఎన్నికల షెడ్యూల్, పోలింగ్ వేర్వేరు తేదీల్లో ఉన్నా.. ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపును మాత్రం డిసెంబర్ 3వ తేదీనే చేపట్టి, ఫలితాలను ప్రకటించనున్నారు.

రంగంలోకి కేసీఆర్!

వరుసగా సభలు, ఇతర కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

15న తెలంగాణ భవన్‌లో పార్టీ అభ్యర్థులకు బీఫారాలు

అభ్యర్థులతో ప్రత్యేకంగా భేటీ.. బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల

హుస్నాబాద్ సభతో నియోజకవర్గాల పర్యటనలు షురూ..

16న జనగామ, భువనగిరి.. 17న సిద్దిపేట, సిరిసిల్ల..

18న జడ్చర్ల, మేడ్చల్‌లలో సభలు..

మిగతా నియోజకవర్గాల్లో పర్యటనల షెడ్యూల్ త్వరలో ఖరారు

26 లేదా 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభ

నవంబర్ 9న గజ్వేల్, కామారెడ్డిలలో కేసీఆర్ నామినేషన్లు

హైదరాబాద్: కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో.. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు స్వయంగా గోదాలోకి దిగుతున్నారు. ఈ నెల 15 నుంచి సభలు, ఇతర కార్యక్రమాలకు ప్రణాళిక సిద్ధంచేసి ఎన్నికల శంఖారావం పూరించారు. ఈ నెల 15న తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమై పార్టీ బీఫారాలు అందజేస్తారు. తర్వాత పార్టీ

2 లో

మళ్లీ ప్రకటించండి

కానిస్టేబుల్ తుది ఫలితాలపై హైకోర్టు ఆదేశం

అందరికీ 4 మార్కులు కలిపి ఫలితాలు వెల్లడించాలి..

ఆ తర్వాతే నియామక ప్రక్రియ చేపట్టాలి..

పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు హైకోర్టు స్పష్టీకరణ

ఇప్పటికే ఉద్యోగం పొందిన అభ్యర్థుల్లో గందరగోళం

హైదరాబాద్: కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష నుంచి 4 ప్రశ్నలు తొలగించి.. మార్కులను లెక్కించి, మళ్లీ ఫలితాలు వెల్లడించాలని రాష్ట్ర పోలీస్ నియామక బోర్డును హైకోర్టు ఆదేశించింది. 122, 130, 144వ నంబర్ ప్రశ్నలను తెలుగులోకి అనువదించలేదని, 57వ ప్రశ్న తప్పుగా ఉన్నందున వాటిని తొలగించాలని తేల్చిచెప్పింది. 2022, ఆగస్టు 30న జరిగిన కానిస్టేబుల్ నియామక తుది రాత పరీక్షలో 23 ప్రశ్నలకు అభ్యంతరాలు తెలు పుతూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు వినతిపత్రం సమర్పించినా ఎలాంటి

2 లో

ఈసారి సెంచరీ కొడతాం

ఎన్నికల సమరానికి బీఆర్ఎస్ ఇప్పటికే సర్వసన్నద్ధమైంది. కాంగ్రెస్ అస్త్ర సన్యాసం చేసింది, బీజేపీ కాడి పడేసింది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పాత రికార్డులు తిరగరాసి సెంచరీ కొడుతుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఏకపక్షంగానే జరుగుతాయి. పదేళ్ల ప్రగతి మా పాశుపతాస్త్రం, విశ్వసనీయతే మా విజయ మంత్రం.

- కేటీఆర్, మంత్రి, బీఆర్ఎస్, వర్కింగ్ ప్రెసిడెంట్

2లో

మార్పు కోరుకుంటున్నారు

తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం వస్తోంది. కేసీఆర్ అవినీతి ప్రభుత్వం పోవాలని, మార్పు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నాం. బీజేపీ అధికారంలోకి రావడానికి అన్ని శక్తిసామర్థ్యాలను వినియోగిస్తాం. తెలంగాణలో బీజేపీ జెండా ఎగరేస్తాం.

- కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

2లో

త్వరలోనే చీడ విరగడ

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ఇప్పటికే కేసీఆర్‌కు చలిజ్వరం పట్టింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడనుండటంతో ఇకపై ఆయన ఫాంహౌస్ నుంచి బయటకు రావాల్సిన అవసరం లేదు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి.

- రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు

2లో

రేపో, ఎల్లుండో పెన్షన్ల పెంపు, గ్యాస్ ధర తగ్గింపు

- ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త చెబుతారు: మంత్రి హరీశ్‌రావు
- రాష్ట్రాన్ని పొరపాటున కాంగ్రెస్ చేతిలో పెడితే పెద్దపాము మింగినట్లేనని వ్యాఖ్య

సిద్దిపేట: ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వచ్చిన రాష్ట్రాన్ని పొరపాటున కాంగ్రెస్ చేతిలో పెడితే కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్లేనని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు విమ ర్శించారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు తాగేందుకు నీళ్లు ఇవ్వలేకపోయిందన్నారు. సోమ వారం సిద్దిపేట బస్టాండ్‌లో బీపీ చెకప్ కేంద్రం, స్వయం ఉపాధి శిక్షణ పొందే మహిళా ప్రాంగణం, వృద్ధాశ్రమం, జిల్లా మహిళా సమాఖ్య భవనాలను మంత్రి హరీశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల పెంపు, గ్యాస్ ధర తగ్గింపుపై రేపో, ఎల్లుండో సీఎం కేసీఆర్ శుభవార్త చెబుతారన్నారు. రాష్ట్రంలో వైద్య వ్యవస్థను బలోపేతం

2 లో

ఆ సంస్కృతి తెచ్చిన ఘనత కేసీఆర్‌దే

- ఎన్నికల్లో ఇష్టారాజ్యంగా డబ్బు ఖర్చు పెట్టే దుష్ట సంప్రదాయాన్ని తెచ్చింది ఆయనే: ఈటల

హైదరాబాద్: దేశంలోనే అత్యధిక డబ్బు ఖర్చుపెట్టే నీచమైన సంస్కృతిని తెలంగాణకు అందించిన ఘనత సీఎం కేసీ ఆర్‌దేనని రాష్ట్ర బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ధ్వజమె త్తారు. సోమవారం ఈటల మీడియాతో మాట్లాడుతూ గతంలో తెలంగాణలో డబ్బు, మద్యం ప్రభావం తక్కువగా ఉండేదని ఉమ్మడి ఏపీలో ఖర్చయ్యే దాంట్లో నాలుగో వంతుతో ఇక్కడ గెలిచేవారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. వేల ఎకరాల భూమిని అక్రమంగా అమ్ముకుని.. ఆ డబ్బుతో ఎన్నికల్లో గెలుద్దామని కేసీఆర్ నిర్ణయించుకున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఒక్కో నియోజక వర్గంలో రూ.30-50 కోట్ల మధ్య ఖర్చు చేయనున్నారని, అందులో రూ.10, 15 కోట్ల చొప్పున ఇప్పటికే పోటీ చేసే నేతల వద్దకు చేర్చారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక గొప్ప సంప్రదాయాన్ని అందిస్తానన్న కేసీఆర్ మద్యం తాగించే విషయంలో.. డబ్బులు ఎరవేయడంలో

2 లో

విలేకరులు కావలెను

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం

వాయిస్ టుడే న్యూస్ చానల్ మరియూ డిజిటల్ పేపర్ లో యాంకర్స్ మరియు వీడియో ఎడిటర్స్, గ్రాఫిక్ డిజైనర్, నియోజకవర్గాల వారీగా రిపోర్టర్స్ కావలెను.

ఆసక్తి కలిగిన వారు ఈ నంబర్ 7386416560 లో సంప్రదించగలరు.

వాయిస్ టుడే యాజమాన్యం

మరోసారి కేసీఆరే ముఖ్యమంత్రి: అసదుద్దీన్

రాజస్తాన్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేయనున్నట్లు వెల్లడి

హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ మరో సారి తెలంగాణ సీఎం అవుతారని మజ్లిస్ అధి నేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ జోస్యం చెప్పారు. సోమవారం హైదరాబాద్ దారు స్సలాంలో ఆయన విలేకరులతో మాట్లాడుతే తెలంగాణ అభివృద్ధి, సుఖశాంతుల కోసం మూడోసారి కేసీఆర్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందేనని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని, తెలంగాణతోపాటు మొదటిసారిగా రాజస్తాన్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని అసదుద్దీన్ ప్రకటించారు. రాజస్తాన్‌కు సంబంధించి ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులను ప్రకటించామని, త్వరలో తెలంగాణ అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. తాము నిరంతరం ప్రజల మధ్యలో ఉంటామని, పోటీచేసే ప్రతి చోటా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.

రంగంలోకి కేసీఆర్!

(మొదటి పేజీ తరువాయి)

మేనిఫెస్టోను విడుదల చేస్తారు. ఆ వెంటనే నియోజకవర్గాల పర్యటనకు బయలుదేరుతారు.

అభ్యర్థులకు దిశానిర్దేశం చేసి..

15న తెలంగాణ భవన్‌లో పార్టీ అభ్యర్థులతో జరిగే భేటీలో.. ఎన్నికల ప్రచార వ్యూహాలు, సభలు, సమావేశాల నిర్వహణలో పాటించాల్సిన నియమ నిబంధనలు, విపక్షాల ఎత్తులను చిత్తుచేసేందుకు అనుసరించాల్సిన మార్గాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేస్తారు. తర్వాత అదే రోజున సాయంత్రం 4 గంటలకు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

వరుసగా నియోజకవర్గాల పర్యటన

సుమారు 50రోజుల క్రితమే పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన కేసీఆర్.. ఈ నెల 15 నుంచి నియోజకవర్గాల్లో ప్రచార సభలకు శ్రీకారం చుడుతున్నారు. ఇందులో 18 వరకు వరుసగా నాలుగు రోజుల పాటు జరిగే బహిరంగ సభల షెడ్యూల్‌ను బీఆర్ఎస్ ప్రకటించింది. 15న హుస్నాబాద్, 16న జనగామ, భువనగిరి, 17న సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాల్లో నిర్వహించే బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొంటారు. ఈ నెల 18న మధ్యాహ్నం 2 గంటలకు జడ్చర్లలో, సాయంత్రం 4 గంటలకు మేడ్చల్లో జరిగే సభల్లో ప్రసంగిస్తారు. మిగతా నియోజకవర్గాల్లో ప్రచార సభల షెడ్యూల్‌ను త్వరలో ఖరారు చేయనున్నారు. మరోవైపు ఈ నెల 16న వరంగల్‌లో భారీ బహిరంగ సభను తలపెట్టినా కేసీఆర్ అనారోగ్యం కారణంగా వాయిదా వేశారు. ఆ సభను ఈ నెల 26 లేదా 27వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు.

కోనాయపల్లి ఆలయంలో పూజలు చేసి..

కేసీఆర్ తాను పోటీ చేసే గజ్వేల్, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 9న నామినేషన్లు దాఖలు చేస్తారు. కేసీఆర్ సెంటిమెంట్, ఆనవాయితీ మేరకు ఆ రోజున ఉదయం సిద్దిపేట నియోజకవర్గంలోని కోనాయపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలు పెట్టి ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత గజ్వేల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసి, మధ్యాహ్నం కామారెడ్డికి చేరుకుని రెండో నామినేషన్ సమర్పిస్తారు. అనంతరం కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు.

మళ్లీ ప్రకటించండి

(మొదటి పేజీ తరువాయి)

బదులివ్వకపోవడంతో కోర్టును ఆశ్రయించినట్లు పిటిషనర్లు తెలిపారు. తప్పుగా రూపొందించిన ప్రశ్నలు, ఇచ్చిన తప్పు సమాధానాలను తొలగించాలని కోరడంతో పాటు తెలుగులోకి అనువదించని కొన్ని ప్రశ్నలను సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు రమేశ్ చిల్ల, ఎన్ఎస్ అర్జున్ వాదనలు వినిపించారు. వాదనలు పూర్తి కావడంతో తీర్పు రిజర్వు చేసిన న్యాయమూర్తి.. సోమవారం తీర్పు వెలువరించారు. 'పోలీసు కానిస్టేబుళ్ల రిక్రూట్‌మెంట్ కోసం నిర్వహించిన మెయిన్స్ పరీక్షలో 4 ప్రశ్నలను మినహాయించి, అభ్యర్థులందరికీ నాలుగు మార్కులు ఇవ్వాలని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుని ఆదేశిస్తున్నాం. పేపర్‌లను మూల్యాంకనం చేసి, ఆ తర్వాత ఫలితాలను ప్రచురించి, తదుపరి నియామక ప్రక్రియ కొనసాగించాలి'అని తీర్పులో పేర్కొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల్లోనూ గందరగోళం....

కానిస్టేబుల్ నియామక పరీక్షల తుది ఫలితాలను పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు గత బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. 15,750 మంది పోస్టులకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. 12,866 మంది పురుషులు, 2,884 మంది మహిళా అభ్యర్థులు ఎంపికయ్యారు. అయి తే తాజా తీర్పు మళ్లీ ఫలితాలు వెల్లడించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే విడుదలైన ఫలితాల్లో కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థుల్లో ఇది తీవ్ర గందరగోళానికి దారితీసింది. నాలుగు మార్కులు కలిపి మళ్లీ ఫలితాల వెల్లడిస్తే ఉద్యోగాలు ఉంటాయా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే గ్రూప్-1 ప్రిలిమ్స్ రెండుసార్లు రద్దు కాగా, ఇప్పుడు కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలు మళ్లీ వెల్లడించే అవకాశం రావడంతో నియామక బోర్డుల తీరుపై అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రేపో, ఎల్లుండో పెన్షన్ల పెంపు, గ్యాస్ ధర తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)

చేశామని... ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందని తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రజలు ఇతర ప్రాంతాలకు కూలి పనులకు వెళ్లే వారని... ఇప్పుడు పక్క రాష్ట్రాల వారికి కూలీ ఇచ్చే పరిస్థితికి వచ్చామన్నారు. వీవోలను ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని... ఉద్యోగస్తులతోపాటు వారికి కూడా పీఆర్సీ వర్తింపజేశామన్నారు. 'దేశమంతా తెలంగాణ రాష్ట్రం వైపు చుస్తోంది.. ఇక్కడ అమలవుతున్న రైతు బంధు, బీమా, ఆసరా పెన్షన్‌లు దేశంలో ఎక్కడా లేవు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా సిద్దిపేటలో మహిళా భవనం, వృద్ధాశ్రమం ఏర్పాటు చేశాం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆ సంస్కృతి తెచ్చిన ఘనత కేసీఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

నెంబర్ వన్ అయ్యారని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో నిక్కచ్చిగా పనిచేసే వారికి అవకాశం లేకుండా.. డబ్బున్నోళ్లే గెలిచే కలుషిత వాతావరణం సృష్టించారన్నారు. బీజేపీకి ఓటేస్తే.. మోటార్లకు మీటర్లు వస్తాయని, పింఛన్లు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వాస్తవానికి బీజేపీ గెలిస్తేనే.. ఇవన్నీ టైమ్‌కు మీ అకౌంట్లలోకి వస్తాయి. ఒకటో తేదీకే జీతాలు వస్తాయని ఈటల భరోసానిచ్చారు. అమరవీరులు కలలుగన్న బంగారు తెలంగాణను సాధించుకోవాలంటే.. బీజేపీ అధికారంలో రావాలన్నారు.

ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ ఇదీ..

రాష్ట్రం	మొత్తం సీట్లు	నోటిఫికేషన్	నామినేషన్ల ముగింపు	నామినేషన్ల పరిశీలన	ఉపసంహరణ	పోలింగ్
తెలంగాణ	119	నవంబర్ 3	నవంబర్ 10	నవంబర్ 13	నవంబర్ 15	నవంబర్ 30
రాజస్తాన్	200	అక్టోబర్ 30	నవంబర్ 6	నవంబర్ 7	నవంబర్ 9	నవంబర్ 23
మధ్యప్రదేశ్	230	అక్టోబర్ 21	అక్టోబర్ 30	అక్టోబర్ 31	నవంబర్ 2	నవంబర్ 17
ఛత్తీస్‌గఢ్ (తొలివిడత)	90	అక్టోబర్ 13	అక్టోబర్ 20	అక్టోబర్ 21	అక్టోబర్ 23	నవంబర్ 7
ఛత్తీస్‌గఢ్ (రెండో విడత)		అక్టోబర్ 21	అక్టోబర్ 30	అక్టోబర్ 31	నవంబర్ 2	నవంబర్ 17
మిజోరం	40	అక్టోబర్ 13	అక్టోబర్ 20	అక్టోబర్ 21	అక్టోబర్ 23	నవంబర్ 7

ఎన్నికలొచ్చాయ్..

ఐదు రాష్ట్రాలు.. 16.14 కోట్ల మంది ఓటర్లు

ఐదు రాష్ట్రాల్లోని మొత్తం 679 నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తుండగా, మొత్తం 16.14 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోను న్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లేనని సీఈసీ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. ఐదు రాష్ట్రాల్లో కలిపి 2,900కు పైగా పోలింగ్ కేంద్రాలను యువత నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నగదు తరలింపు, ఉచితాలు, బహుమతులు, మద్యం, డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టడానికి విస్తృత తనిఖీలు చేపట్టనున్నామని.. ఈ మేరకు నిఘా వ్యవస్థను పటిష్టం చేశామని వివరించారు. ఐదు రాష్ట్రాల్లో మొత్తం 940 చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు.

రాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ఇదీ..

గెజిట్ నోటిఫికేషన్:	నవంబర్ 3, 2023 (శుక్రవారం)
నామినేషన్ల ముగింపు:	నవంబర్ 10, 2023 (శుక్రవారం)
నామినేషన్ల పరిశీలన:	నవంబర్13, 2023 (సోమవారం)
ఉపసంహరణకు చివరి తేదీ:	నవంబర్ 15, 2023 (బుధవారం)
పోలింగ్ తేదీ:	నవంబర్ 30, 2023 (గురువారం)
ఓట్ల లెక్కింపు, ఫలితాలు:	డిసెంబర్ 3, 2023 (ఆదివారం)
ఎన్నికల ప్రక్రియ పూర్తి:	డిసెంబర్5, 2023 (మంగళవారం)

మొదటిసారిగా 'సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టం'

ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్)ను ఎవరైనా అతిక్రమించినట్టు గుర్తిస్తే.. సీవిజిల్ యాప్ ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చని సీఈసీ రాజీవ్ కుమార్ సూచించారు. క్రిమినల్ కేసులున్న అభ్యర్థులు తప్పనిసరిగా కేసులకు సంబంధించి పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని స్పష్టం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మొదటిసారిగా 'ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టం'ను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ఖర్చుపై పూర్తిస్థాయి పర్యవేక్షణ కొనసాగుతుంద న్నారు. నాన్ షెడ్యూల్డ్ చార్టర్డ్ విమానాల తోపాటు రైల్వే, పోస్టల్ కార్గోలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని చెప్పారు. వివాదాస్పద, సున్నితమైన ప్రాంతాల్లో కేంద్ర పారామిలటరీ బలగాలను మోహరిస్తామన్నారు.

రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాల లెక్క ఇదీ..

మొత్తం నియోజకవర్గాల సంఖ్య:	119
జనరల్ నియోజకవర్గాలు:	88
ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలు:	19
ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు:	12

తెలంగాణ ఓటర్ల లెక్కలివీ..

మొత్తం ఓటర్లు:	3,17,17,389
పురుషుల సంఖ్య:	1,58,71,493
మహిళల సంఖ్య:	1,58,43,339
స్త్రీ, పురుష ఓటర్ల మధ్య నిష్పత్తి:	998
ట్రాన్స్‌జెండర్లు:	2,557 మంది
దివ్యాంగ ఓటర్లు:	5.06 లక్షలు
80ఏళ్లు పైబడిన ఓటర్లు:	4.43 లక్షలు
100 ఏళ్లు పైబడిన ఓటర్లు:	7,689
తొలిసారి ఓటర్లు:	8.11 లక్షలు
సర్వీసు ఓటర్లు:	15,338
చెంచు, కొలాం, తోటి, కొండరెడ్లు తదితర ఆదివాసీ ఓటర్లు:	39,186

పోలింగ్ కేంద్రాల లెక్క ఇదీ..

మొత్తం పోలింగ్ కేంద్రాలు	35,356
పట్టణ ప్రాంతాల్లో కేంద్రాలు	14,464
గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రాలు	20,892
సగటున ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఓటర్లు	897
మోడల్ పోలింగ్ కేంద్రాలు	644
దివ్యాంగుల నిర్వహణలోని కేంద్రాలు	120
మహిళల నిర్వహణలోని కేంద్రాలు	597

ఈసారి సెంచరీ కొడతాం

ఎన్నిక ఏకపక్షమే.. ముచ్చటగా మూడోసారి సీఎంగా కేసీఆర్ ప్రమాణం: కేటీఆర్

పదేళ్ల ప్రగతి ప్రస్థానమే మాకు విజయాన్ని కట్టబెడుతుందన్న మంత్రి

కాంగ్రెస్ అస్త్ర సన్యాసం చేసిందని, బీజేపీ కాడి పడేసిందని వ్యాఖ్య

హైదరాబాద్: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఏకపక్షంగానే జరుగుతాయని.. బీఆర్ఎస్ ఘన విజ యం సాధిస్తుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత ఆయన 'ఎక్స్ (ట్విట్టర్)'లో స్పందించారు. "ప్రజలు రెండు సార్లు నిండు మనసుతో ఆశీర్వదించారు. డిసెంబర్ మూడున జరిగే ఓట్ల లెక్కింపులో ముచ్చటగా మూడోసారి గెలిచి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారు. దక్షత గల నాయకత్వానికే మరోసారి ప్రజలు పట్టం కట్టడం ద్వారా దక్షిణ భారతంలోనే సరికొత్త అధ్యాయం మొదలవుతుంది. పదేళ్ల ప్రగతి మా పాశుపతాస్త్రం, విశ్వసనీయతే మా విజయ మంత్రం. ప్రజల అండతో బీఆర్ఎస్‌కు విజయం.. ప్రతీప శక్తులకు పరాభవం తప్పదు. మా టీమ్ కెప్టెన్ కేసీఆర్ కాబట్టి హ్యాట్రిక్ విజయం సాధిస్తాం. మంచి చేసే బీఆర్ఎస్‌కు ప్రజలు మద్దతు పలికి.. ముంచే పార్టీలపై వేటు వేస్తారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ జెండా ఎగురుతుంది. తెలంగాణలో గాంధీ సిద్ధాంతమే తప్ప గాడ్సే రాద్ధాంతం నడవదు. ఉద్యమ చైతన్యం 2014 అసెంబ్లీ ఎన్నికలను నడిపిస్తే.. సంక్షేమ సంబురం 2018లో బీఆర్ఎస్‌ను రెండోమారు గెలిపించింది. తెలంగాణ సాధించిన పదేళ్ల ప్రగతి ప్రస్థానమే 2023 ఎన్నికలో మా విజయాన్ని శాసిస్తుంది. ఎన్నికల సమరానికి బీఆర్ఎస్ ఇప్పటికే సర్వసన్నద్ధమవగా.. కాంగ్రెస్ అస్త్ర సన్యాసం చేసింది, బీజేపీ కాడి పడేసింది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పాత రికార్డులు తిరగరాసి సెంచరీ కొడుతుంది. ముమ్మాటికీ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తాం.." అని కేటీఆర్ పేర్కొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తోంది.. కేసీఆర్ కుటుంబపాలన పోవాలనుకుంటున్నారు

బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం వస్తోందని, సీఎం కేసీఆర్ అవినీతి, కుటుంబ, నియంతృత్వ, దుర్మార్గపు ప్రభుత్వం పోవాలని మార్పు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అభి ప్రాయప డ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ ఎన్ని కల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి అన్ని శక్తిసామర్థ్యాలను వినియోగిస్తామన్నారు. తాము ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటామని, తెలంగాణ లో బీజేపీ జెండా ఎగరేస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశారు. సోమ వారం పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్ని కల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌ల సమక్షంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నేత డి.వసంతకుమార్ (ఢిల్లీ వసంత్), జైపాల్‌రెడ్డి, పాపయ్య, స్లీవెన్‌సన్, జహంగీర్, విఠల్, కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు చెందిన కాంగ్రెస్ నేత లక్కి రెడ్డి సురేందర్, లక్కి రెడ్డి సాయి, చీమల లక్ష్మీనారా యణ, బాలాజీ నాయక్, బానోత్ పంతూనాయక్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ హనుమ ఫలాన్ని అందించగా ఈ 'హనుమఫలమే.. బీజేపీ విజయఫల'మని అన్నారు. మీడియాతో మాట్లా డుతూ "మోదీ నాయకత్వం పట్ల తెలంగాణ ప్రజల్లో ఎన్నో ఆశలు న్నాయి.. వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాబోయే 50 రోజులు మేమంతా ఐకమత్యంతో కష్టపడి పనిచేస్తాం. పార్టీని అధికారా నికి తీసుకొస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు.

2, 3 స్థానాల కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ

ఇటీవల ప్రధాని రెండు బహిరంగసభల తర్వాత రాష్ట్ర ప్రజల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని కిషన్‌రెడ్డి చెప్పారు. అధికారంలోకి వచ్చేది బీజేపీ మాత్రమేనని, 2,3 స్థానాల కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడాల్సి ఉంటుందన్నారు. మంగళవారం ఆదిలాబాద్ బహిరంగ సభలో కేంద్రమంత్రి అమిత్ షా పాల్గొంటారని, సాయంత్రం నగరంలోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో.. మేధావులు, విద్యా వంతులనుద్దేశించి ఆయన మాట్లాడతారని తెలిపారు.

త్వరలోనే రాష్ట్రానికి చీడ విరగడ

ఢిల్లీలో మీడియాతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ: మరికొన్ని రోజుల్లోనే రాష్ట్రానికి పట్టిన చీడ విరగడ కాబోతోందని టీపీసీసీ అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రక టించిన ఆరు గ్యారెంటీలతో ఇప్పటికే కేసీఆర్‌కు చలిజ్వరం పట్టిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడనుండటంతో ఇకపై ఆయన ఫాంహౌస్ నుంచి బయటకు రావాల్సిన అవసరం లేద న్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీఆర్ ఎస్, బీజేపీ కుట్రలను తిప్పి కొట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన పిలు పునిచ్చారు. ఎన్ని కల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించిన నేపథ్యంలో సోమ వారం ఢిల్లీలో రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

చర్చకు సిద్ధమా?: రాబోయే విజయదశమిని తెలంగాణ ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. అధికారం కోల్పోతున్నా మన్న భయం బిల్లా-రంగాలలో మొదలైందని విమర్శించారు. అందుకే ఏ స్థాయి లేకపోయినా సోనియా గాంధీ, రాహుల్ గాంధీని విమర్శిస్తున్నా రని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలతో పాటు బీఆర్ఎస్ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు అందించిన పాల నపై అమర వీరుల స్తూపం వద్ద చర్చకు రావాలంటూ ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు దోచుకుందని, 10 వేల ఎకరాల భూము లను ఆక్రమించుకుందని రేవంత్ ఆరోపించారు. అమరవీరుల స్తూపం, సచివాలయ నిర్మాణంలో కూడా దోపిడీకి పాల్పడ్డారని దుయ్యబ ట్టారు. అవినీతి సొమ్ముతో కేసీఆర్ ఎన్నికల్లో గెలవా లని చూస్తున్నారన్నారని... దీన్ని ప్రజలు తిప్పికొట్టా ల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

అక్బరుద్దీన్, అసదుద్దీన్‌కు ఎందుకు అసహనం?

తాము బీజేపీ, బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తుంటే ఎంఐఎం నేతలైన అక్బరుద్దీన్, అసదుద్దీన్‌లు ఎందుకు అసహనం చెందుతున్నారో అర్థంకావట్లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. వారు ఎవరి పక్షాన నిలబడ్డారో, ఎవరికి మద్దతుగా నిలుస్తారో ఇప్పటికైనా తేల్చు కోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా బీజేపీ, బీఆరెస్ కుట్రలు చేస్తున్నా యని ఆరోపించారు.

బీఎస్పీకి అధికారం ఖాయం

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ధీమా

ఏనుగుపై ప్రగతి భవన్‌కు వెళ్లాలి: బీఎస్పీ ఎంపీ రాంజీ గౌతమ్

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బీఎస్పీ ఎన్నికల నగారా సభ

హైదరాబాద్, గన్‌ఫౌండ్రీ: రానున్న ఎన్నికల్లో ఎవరెన్ని కుట్రలు చేసినా, తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు కొండ చిలువలకు, చలిచీమలకు మధ్య పోటీ అని వ్యాఖ్యానించారు. బీఎస్పీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సోమవారం కాన్షీరాం 17వ వర్ధంతి సందర్భంగా ఎన్నికల నగారా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాబలం బీఎస్పీకి ఉందనీ, మరో రెండు నెలలు పార్టీ శ్రేణులు రాత్రింబవళ్లూ కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బహుజనులు పాలకులు కావాలని కలలుగన్న కాన్షీరాం పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపో తారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతుంటే ఈ వర్గాల ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. మంత్రి జగదీశ్ రెడ్డి ప్రోద్బలం, ఒత్తిడితోనే వట్టే జానయ్య యాదవ్‌పై నిరాధారంగా పోలీసులు కేసులు పెట్టారని విమర్శించారు.

తెలంగాణ గడ్డపై నీలి జెండా ఎగురవేయాలి: బీఎస్పీ నేషనల్ కో-అర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై నీలి జెండా ఎగురవేసి, ఏనుగుపై ప్రగతి భవన్‌కు వెళ్ళాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ, కాంగ్రెస్‌లు రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో ఎందుకు మాట్లాడడం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయన్నారు.

కాంగ్రెస్ పార్టీ మెట్టుగూడ డివిజన్ అధ్యక్షునిగా.. యం. రవిచంద్ర కుమార్

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ మెట్టుగూడ డివిజన్ నూతన అధ్యక్షునిగా ఎం.రవిచంద్ర కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో పని చేయాలని అనిల్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ గతంలో తాను యోజన విభాగం సికింద్రాబాద్ లోక్సభ కమిటీ ఎలెక్టెడ్ ప్రధాన కార్యదర్శిగా, నాంపల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఇన్చార్జిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. తన సేవలను గుర్తించి, నమ్మకంతో పదవి ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తానని చెప్పారు.

సమస్యలు తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 9, పటాన్ చెరు : అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి కాలనీలో సాయిబాబా దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఐ టి డబ్ల్యూ సిగ్నేడ్ కాలనీలో గణపతి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని సాయి కాలనీ, సాయి భగవాన్ కాలనీ, సాయి కృప కాలనీ, ఐ టి డబ్ల్యూ సిగ్నేడ్ కాలనీలలో పర్యటించి కాలనీ వాసులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్స్ మున్నా, అనిరుధ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీలు రమేష్ యాదవ్, ఎండి సలీమ్, నాయకులు రవీందర్, ప్రకాష్, సత్యనారాయణ, మురళి, విజయ్, ఈశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, భిక్షపతి, సతీష్, మల్లేష్, చుక్క రెడ్డి, అప్పారావు, బి శ్రీనివాస్, ఎల్లయ్య, సురేష్, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లను అందజేసిన యస్.ఆర్.కే యువసేన సభ్యులు

పటాన్ చేరు నియోజకవర్గం ముత్తంగి గ్రామ పరిధిలోని డి.ఎన్. కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ బిజేపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ (గడీల ఫౌండేషన్) సహకారంతో స్కూల్ బ్యాగ్ లను అందజేసిన యస్.ఆర్.కే యువసేన సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతు విద్యార్థులకు అన్ని వసతులు సక్రమంగా ఉంటే విద్యా దశలో ఉత్తీర్ణులైన ఉన్నత శిఖరాలను అధిరోహిస్తరని వారు అన్నారు. గడీల ఫౌండేషన్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా పటాన్ చేరు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు తాము ముందుంటామని తెలియజేశారు.

మల్లంపేట్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్, గడియారం, గొడుగుల పంపిణీ

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కూన కృష్ణ గౌడ్ – మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఈరోజు రాత పుస్తకాలు, గడియారం, గొడుగులతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తుంటే.. అధికార పార్టీ నాయకులు అడ్డంకులు సృష్టించారని ఆయన మండిపడ్డారు. పాఠశాలల్లో

ఉపాధ్యాయులకు సైతం ఫోన్లు చేసి పుస్తకాల పంపిణీని అడ్డుకోవాలని ఆదేశాల జారీ చేశారు. పేద విద్యార్థుల కొరకు శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు బ్రహ్మరథం పట్టరాని తెలిపారు. పేద విద్యార్థులకు అండగా ఉండడమే తమ ట్రస్ట్ లక్ష్యమని అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే తొమ్మిదేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేసాడని.. గతంలో కూన శ్రీశైలం గౌడ్ ఎమ్మెల్యేగా ఉన్నపుడు చేసిన అభివృద్ధి పనులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్లి మడుగుల శ్రీనివాస్ గౌడ్, గణేష్, డా.శ్రీనివాస్ గౌడ్, విజయ్, సాయికృష్ణ రెడ్డి, లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజనీతి పితామహుడు కాన్షీరామ్: బోరెళ్ళిసురేష్

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి):(బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ భారతదేశ రాజనీతి పితామహుడు అని బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ పేర్కొన్నారు. సోమవారం బిఎస్ఎఫ్ ఓయూ ఇంచార్జ్ కల్వకుర్తి శ్రీశైలం ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కాన్షిరాం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సురేష్ ముఖ్యఅతిథిగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాధికారం రుచి చూపించి, ఆత్మగౌరవంతో చట్టసభలకు పంపిన మహోన్నతమైన వ్యక్తి కాన్షీరామ్ అని పేర్కొన్నారు. బహుజన భావితరాలకు కాన్సిరాం ఒక నిర్దేశమని చెప్పారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం

– జే రామకృష్ణ

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎన్నికలకు ముందు ఇంటింటికి నీళ్ళు ఇస్తానని హామీలు ఇచ్చిన కెసిఆర్.. రెండు సార్లు ముఖ్యమంత్రి అయినా కానీ.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతానికి మాత్రం నేటికి సరిపడా నీళ్ళు ఇవ్వడం లేదని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ జె రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేసారు. జి హెచ్ ఎం సి పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాలకు చాలినంత నీళ్ళు ఇస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం.. ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం అయిన కంటోన్మెంట్ కి మాత్రం నీళ్ళు ఇవ్వకుండా వివక్ష ప్రదర్శించడం ఎంత వరకూ న్యాయమని నిలదీసారు. సోమవారం స్థానిక వార్డ్ –5 వెస్ట్ మారేడ్ పల్లి సంజీవయ్య నగర్, మరియు సెకండ్ లక్ష్మీ నగర్ ప్రాంతాలలో వాటర్ పైప్ లైన్ పనులు రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధికి కెసిఆర్ నిధులు ఇవ్వకుండా నిరక్ష్యం చేస్తున్న నేపథ్యంలో.... కేంద్రం ఆధ్వర్యంలో ఫైనాన్స్ కమీషన్ నిధులతో కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీని బలపరిచి కంటోన్మెంట్ లో మరియు రాష్ట్రవ్యాప్తంగా అధికారం అందిస్తే.. అభివృద్ధి పథకాలు అందరికీ సమానంగా అందుతాయని తెలియచేసారు. కార్యక్రమంలో వార్డ్ 6 ప్రెసిడెంట్ మల్లికార్జున్, సీనియర్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అతి తక్కువ ఖర్చుతో విదేశీ వైద్య విద్య

-జీవీకే డైరెక్టర్ విద్యా కుమార్

అంబర్ పేట:– అక్టోబర్ 9బీ(వాయిస్ టూ డే) నీట్ పరీక్షలో ఉత్తీర్ణులై దేశంలో వైద్య విద్యలో సీటు రాని విద్యార్థులకు విదేశాలలో కా కజకిస్తాన్ లో వైద్య విద్యార్థులకు తక్కువ ఖర్చుతో వైద్య విద్య అందిస్తున్నామని జీవీకే బ్రదర్స్ ఎడ్యుకేట్ డైరెక్టర్ డాక్టర్.జి.విద్యా కుమార్ కాస్పియన్ విశ్వవిద్యాలయం వైస్–డీన్, విద్యా కుమార్ అన్నారు. అంబర్ పేట శివం రోడ్డులో జీవీకే వార్షికోత్సవం సందర్భంగా వైద్య విద్యార్థులతో, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జీవీకే డైరెక్టర్ విద్య కుమారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో వైద్య విద్య చదువుతున్న పేద తరగతి మధ్యతరగతి విద్యార్థులకు జీవీకే ద్వారా విదేశాలలో కజకిస్తాన్‌లో పేరుగాంచిన కాస్పియన్ విశ్వవిద్యాలయం నాణ్యత మైన వైద్య విద్య నాణ్యత మైన ఇండియన్ ఆహారం అందిస్తున్నామని తెలిపారు.

ఓయూ లో ప్రో.గాలి అరుణ్ కుమార్

సంస్మరణ సభ.. విద్యార్థుల నేస్తం, అజాత శత్రువు..



సికింద్రాబాద్ (అక్టోబర్ 09 వాయిస్ టుడే): ప్రో.అరుణ్ కుమార్ విద్యార్థుల నేస్తం అజాత శత్రువు అని,పలువురు ప్రొఫెసర్స్ అన్నారు. ఓయూ చరిత్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్సు సెమినార్ హాల్లో ఇటీవలే మృతి చెందిన మాజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఔట ప్రధాన కార్యదర్శి ప్రో.గాలి అరుణ్ కుమార్ సంస్మరణ సభలో పలువురు అధ్యాపకులు ఆయనతో ఉన్న సంబంధలు నెమరవేసుకున్నారు. విద్యార్థులతో సన్నిహితులు ఉంటూ తరగతి విద్యాతో పాటుగా అనేక రాజకీయ సామాజిక అంశాలపై పట్టు ఉన్న గొప్ప అధ్యాపకులు అని నమ్ముకున్న సిద్ధంతం కోసం చివరి వరకు కట్టుబడి ఉండి, ఖమ్మం, జిల్లాల్లో రైతుల కోసం భస్మతి రైస్ మిల్ ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో భస్మతి వ్యవసాయాన్ని ప్రోత్సహించిన రైతునేస్తం అని కొనియాడారు. పలువురు ఆయనతో ఉన్న సంబంధం స్మరించు కొని కన్నింటి పర్యానంత చెందారు. అయిన మృతి చరిత్ర శాఖకు ఓయూకు తీరని లోటు అని ఆయన మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఓయూ చరిత్ర శాఖ హెడ్ ప్రో.లావణ్య అధ్యక్షత వహించగా సోషల్ సైన్స్ డీన్ ప్రో.అర్జున్ రావు కుతాడి, వివిధ విభాగాల అధ్యాపకులు ప్రో.సుదర్శన్ రెడ్డి, ప్రో.రామకృష్ణ, ప్రో.యాదవ రాజు, ప్రో.కరుణాకర్,ప్రో.ముత్తయ్య, ప్రో.వెంకట్ రెడ్డి, డా.రమేష్, ప్రో.చంద్రు నాయక్, ప్రో.పి.అరుణ, ప్రో.అంజయ్య, ప్రో.అంజిరెడ్డి, చరిత్ర శాఖ అధ్యాపకులు, పీహెచ్డీ, పీజీ విద్యార్థులు, ఉద్యోగులు డా.సత్యం,డా.విరేశం, నాయుడు, తలారి శ్రీనివాసరావు, బండి శ్రీను, పాల్గొన్నారు. ప్రో.అరుణ్ కుమార్‌తో తమకు ఉన్న అనుబంధాలు గుర్తు చేసుకున్నారు.

జనసముద్రం తలపించిన పరేడ్ మైదానం

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 9, పటాన్ చెరు : బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఏపార్టీ అయినా మా ముదిరాజ్‌లను గుండెలో పెట్టుకుని ఎవరు ఎన్ని ఎక్కువ సీట్లు ఇస్తారో రావాలని వారితోనే పొత్తు పెట్టుకుని ఆపార్టీతోనే ఉంటాంమని నీలంమధు ముదిరాజ్ అన్నారు..

సికింద్రాబాద్ పేరేడ్ మైదానంలో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు అతిధిగా పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్‌లకు ఎన్నిసీట్లు ఇస్తారో రండి వారివెంటే మా ముదిరాజ్‌లు అందరూ నడుస్తామన్నారు. ఆరోజు తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఎలా పోరాడామో అదే ఆత్మగౌరవం ముదిరాజ్ జాతికి కూడా కావాలని పోరాడతామన్నారు. బీసీల్లో 60 లక్షల మంది ఉన్న ముదిరాజ్‌లను రాజకీయం గుర్తింపు లేదా మేము బ్రతకిలేం అనుకుంటున్నారా తెలంగాణలో వేరే రాష్ట్రంలో పుట్టివచ్చినామనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ముదిరాజ్ బిడ్డలకు భవనాలు, చేపపిల్లలు ఇవ్వడం కాదని రాజ్యాధికారం దిశగా మేము ఎదగాలని ఆయన అన్నారు. మా ఓటు మేమే వేసుకుంటామని, మద్యం,డబ్బు, ప్రలోభాలకు గురిచేసినా తీసుకోవాలని పోలింగ్ బూత్‌కు పోయిన రోజు జనగణమణ అని ఓటు వేయాలన్నారు. ముదిరాజ్ బిడ్డలు ఎక్కడ నిలబడితే ఓటువేయాలన్నారు. మా ఆత్మగౌరవం నిలబెట్టండి అని సబ్బండ వర్గాలకు చెందిన కులాలను కలుపుకుని కోరుకుందామని అన్నారు. ముదిరాజ్‌లు అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్,ముదిరాజ్ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.

బ్రాహ్మణ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

–ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నల్లకుంట, అక్టోబర్ 9 (వాయిస్ టూడే) : బ్రాహ్మణ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నల్లకుంట డివిజన్ న్యూనల్లకుంటకు చెందిన బ్రాహ్మణ కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం స్థానిక న్యూరామాలయం సొసైటీ హాల్లో ముదునూరి సాయిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్పేట నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత 12 దేవాలయాల్లో అర్చకులుగా పని చేసే వారికి నెలకు రూ.5వేల చొప్పున సహాయం చేస్తున్నానని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో 5 దేవాలయాలను కూడా కట్టించడం జరిగిందని చెప్పారు. నవ్వుతూ...దండాలు పెట్టే వాళ్లను నమ్మి మోసపోవద్దని కోరారు. మళ్లీ అవకాశం ఇస్తే రాబోవు ఐదేండ్లు మీకు సేవ చేసుకుంటాసన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ గురుస్వామి, మురళికృష్ణలతో పాటు పలువురు బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు. అంతా కలిసి భోజనాలు చేశారు.

మేరీ మిట్టి మేర దేష్ కార్యక్రమం

జూబ్లీ అక్టోబర్ 9 (వాయిస్ టుడే) యూసుఫ్ గూడా డివిజన్లోని మేరీ మిట్టి మేర దేష్ కార్యక్రమం.. భాగంగా ప్రధానమంత్రి మోడీ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా లోని కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం మేరీ మిట్టి మేరా దేశ్ హైదరాబాద్ ఇంచార్జ్ కోలన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వీరపనేని పద్మ కీర్తి రెడ్డి గంగరాజ బంగారు ప్రశాంత్ సుప్రియ గౌడ్ మహేష్ ఇతర బిజెపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ఒకే రోజు 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల

రెండు భారీ రిజర్వాయర్ల ప్రారంభం

- చక్రపురి కాలనీలో ఐదు కోట్లతో నూతన 33/11కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన..
- 65 ఏళ్లలో సాధ్యం కానీ పనులను 10 ఏళ్లలో చేసి చూపించాం..
- వాణి నగర్ కాలనీలో 80 లక్షల రూపాయలతో యుజిడి, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- బంధం కొమ్ము నుండి అమీన్పూర్ రహదారి విస్తరణలో భాగంగా నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో విద్యుత్ పనుల ప్రారంభం

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 9, పటాన్ చెరు : శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 24 కాలనీలలో ప్రతి ఇంటికి శుద్ధి చేసిన రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు.. 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పది మిలియన్ లీటర్ల సామర్థ్యంతో 5 భారీ రిజర్వాయర్లు నిర్మించడం జరిగిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

సోమవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, బీరంగూడ గుట్టపైన 22 కోట్ల రూపాయల అంచనామయంతో నిర్మించిన మూడు రిజర్వాయర్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.

అనంతరం చక్రపురి కాలనీలో ఐదు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, బంధం కొమ్ము నుండి అమీన్పూర్ వరకు రహదారి విస్తరణలో భాగంగా నాలుగు కోట్ల 80 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో చెప్పడుతున్న విద్యుత్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

వాణి నగర్ కాలనీలో 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యుజిడి మరియు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ..మనిషి బ్రతికేందుకు అత్యంత అవసరమైన రక్షిత మంచినీటిని అందించేందుకు మిషన్ భగీరథ అనే మహత్తరమైన పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడు అయ్యాడని అన్నారు.

అమీన్పూర్ మున్సిపాలిటీని ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళికాబద్ధంగా మున్సిపల్ వ్యాప్తంగా ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. మంచినీరు లభించని గ్రామాలకు ఆడపిల్లను సైతం ఇచ్చే పరిస్థితులు ఉండేవి కాదన్నారు. అలాంటి పరిస్థితుల నుండి ప్రతి ఇంటికి ప్రతిరోజు రక్షిత మంచినీరు అందిస్తూ తెలంగాణ ప్రజల పాలిట ముఖ్యమంత్రి కేసీఆర్ భగీరథుడిగా పేరు పొందారని అన్నారు.

దేశంలోనే మొట్టమొదటిసారిగా 43,791 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ఒక లక్ష 30 వేల కిలోమీటర్ల పైపులైన్ సామర్థ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ మహత్తర పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు.

పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా హెచ్ ఎం డబ్ల్యు ఎస్, గ్రామీణ నీటిపారుదల శాఖ విభాగాల ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలు, కళాశాలలకు సైతం రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మంచినీటి పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న కాలనీలలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని లక్ష్యంతో చక్రపురి కాలనీలో ఐదు కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే సుమారు 20 కాలనీలకు పైగా ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

అమీన్పూర్ చెరువు కట్ట నుండి బంధం కొమ్ము మీదుగా చందానగర్ వరకు రహదారిని ప్రభుత్వం విస్తరిస్తోందని, ఇందుకు అనుగుణంగా విద్యుత్ పనుల కోసం ప్రభుత్వం ఇటీవల హెచ్ఎండిఏ నుండి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

రాబోయే నవంబర్ చివరి వారంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు కొనసాగాలంటే టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం బీరంగూడ గోశాల ఎదుట.. విద్యా భారతి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన సరస్వతీ విద్యాపీఠం పాఠశాల భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, విద్యుత్ శాఖ డి ఈ రమేష్ చంద్ర, హెచ్ఎండబ్లుఎస్ సి జి ఎం శ్రీధర్, జిఎం నారాయణ, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

మేడిపల్లి, అక్టోబర్ 09(వాయిస్ టుడే) : బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు కార్మిక శాఖా మంత్రి చామకూర మల్లారెడ్డి పర్యటనలో భాగంగా వివిధ కాలనీల్లో మేయర్ సామల బుచ్చిరెడ్డి తో కలసి 1434.90 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గీతం లో 'మార్చ్ ఫర్ మెంటల్ హెల్త్'

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 9, పటాన్ చెరు : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని సైక్లాలజీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'మార్క్ ఫర్ మెంటల్ హెల్త్'ని నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గేష్ నందినీ నేతృత్వంలోని ఈ మార్చ్, జ్ఞానాన్ని మెరుగుపరచడం, అవగాహన పెంపొందించడం, మానసిక ఆరోగ్యాన్ని విశ్వవ్యాప్త మానవ హక్కుగా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రపంచ అవగాహన పెంచడానికి 1992 నుంచి ప్రతియేటా అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 'మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు' అనే ఇతివృత్తంతో వ్యక్తులు, సంఘాలు ఏకం కావడానికి, ప్రజలందరికీ మానసిక ఆరోగ్యం అత్యున్నత ప్రమాణంగా పేర్కొనడానికి ఇదో అవకాశంగా ఉపయోగపడుతుంది.

జీఎస్ హెచ్ఎస్ అండర్-పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు గీతం ప్రాంగణం చుట్టూ మార్చ్ నిర్వహించారు. మానసిక ఆరోగ్యం గురించి

అవగాహనను వ్యాప్తిచేయడం, మానసిక ఆరోగ్య ప్రమాదాల నుంచి వ్యక్తులను రక్షించడంపై దృష్టి సారించారు.

మానవ శ్రేయస్సుకు మంచి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదిగా డాక్టర్ దుర్గేష్ నందినీ అభివర్ణించారు. దురదృష్టవశాత్తు, విశ్వవ్యాప్తంగా ఎనిమిది మంది వ్యక్తులలో ఒకరు మానసిక ఆరోగ్య పరిస్థితులలో జీవిస్తున్నారని, అది వారి శారీరక ఆరోగ్యం, శ్రేయస్సు, ఇతరులతో అనుబంధం, జీవనోపాధిపై ప్రభావం చూపుతోందని విచారం వెలిబుచ్చారు. ఇతర అధ్యాపకులు డాక్టర్ రితుమ ఓరుగంటి, డాక్టర్ నవ్య, డాక్టర్ శ్రేయ, డాక్టర్ శ్రీస్నిగ్ధ దిట్టకని తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థి సమాజం రాజకీయ పార్టీలకు ప్రెషర్ గ్రూప్ కావద్దు: డాక్టర్ విశారదన్ మహరాజ్

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థి సమాజం రాజకీయ పార్టీలకు ప్రెషర్ గ్రూప్ కావద్దని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ సూచించారు. ప్రెషర్ గ్రూప్ గా మారితే మన వెనుకున్న అమాయక, అభాగ్యులైన మన సమాజాన్ని మనమే మన చేతులతో నాశనం చేసిన వాళ్ళమవుతామని అయన పేర్కొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో ధర్మసమాజ్ పార్టీ స్టూడెంట్ వింగ్ ఆవిర్భావ సభను నిర్వహించారు.

కార్యక్రమానికి విశారదన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అణగారిన బీసీ ,ఎస్సి ,ఎస్టీ విద్యార్థి సమాజమే రాజకీయ శక్తి గా ఎదగాలని పేర్కొన్నారు.

వేల సంవత్సరాలుగా మన భారతీయ సామాజిక వ్యవస్థ జ్ఞానాన్ని ప్రజాస్వామ్యం కానివ్వలేదని పేర్కొన్నారు. తద్వారా తర తరాలుగా బీసీ, ఎస్సి, ఎస్టీలైన శూద్రులు విద్యలేక బానిసత్వంలోనే మగ్గిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బుద్ధుడు సాహు,పూలే అంబెడ్కర్ సామాజిక, రాజకీయ యుద్ధం ద్వారా భారత రాజ్యాంగ మార్గంలో ఈ దేశంలో గత శతాబ్దం నుండి కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీలు "విద్యావంతుల సమాజం"గా మారిపోయారన్నారు. కానీ చదువుకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సమాజం ఆ మహనీయుల ఉద్యమాన్ని కొనసాగించడం మర్చిపోయారన్నారు. చివరికి మన విద్యార్థి సమాజం ధర్మం తెలియక పూలే, అంబేద్కర్ ల ఉద్యమాని కి ఎవరు ఆటంకం కల్పించారో అదే అగ్రకుల రాజకీయ ఉద్యమాలలో చేరి వారికి ఉపయోగపడ్డారని చెప్పారు. దీన్ని మార్చడానికే ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పి) కి స్టూడెంట్స్ వింగ్ ని ఆవిర్భవింప చేస్తున్నామని ప్రకటించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మల్లేశం, అసిస్టెంట్ ప్రొఫెసర్ భీనవేని రామ్ షెపర్డ్ , ప్రొఫెసర్ చంద్రు నాయక్, ఢీఎస్పి స్టూడెంట్ వింగ్ స్టేట్ అడ్వైసర్స్ కార్తిక్ మహారాజ్,హరప్ప, సైద బాబు, లింగయ్య, విష్ణు, దశరథ, శివ, సదానంద, శివ, ప్రసాద్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలప్రజలకు సౌకర్యంగా

మల్టీపర్పస్ ఏసి ఫంక్షన్ హాల్..

జూబ్లీహిల్స్ అక్టోబర్ 9 (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ రహమత్ నగర్ డివిజన్ లోని హెచ్ఎఫ్ నగర్ లో పాదయాత్ర చేస్తూ రూ 3. మూడు కోట్ల 25 లక్షల వ్యయంతో నిర్మించబడిన మల్టీ పర్పస్ కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించడం జరిగింది. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతు పెదల కోసం ఏసీ ఫంక్షన్ హాల్ ను కట్టించడం జరిగింది అతి త్వరలోనే పూర్తి హంగులతో ఫంక్షన్ హాల్ ను అన్నీ రకాల శుభకార్యములకు ఉచితంగా చేస్కోవచ్చు అని తేలిపారు. హైదరాబాద్ సిటీలో ఇంత పెద్ద ఫంక్షన్ హాల్స్ ఎ ప్రభుత్వం పెదల కోస%శీ% ఉచితంగా కట్టించలేదు తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ కేసీఆర్ మాత్రమే ప్రజలకి అందించడం జరుగుతుందన్నారు. రాబోయ్ ఎలక్షన్స్ లో తెలంగాణ పార్టీ నే గెలిపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమములో స్థానిక కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి హెచ్ఎఫ్ నగర్ బస్తి లీడర్ గని °నాయకులు, మన్సూర్ సింగారి శ్రీనివాస్ ఫయాజ్, జాఫర్, నాగరాజు, రాకేష్, అహ్మద్, అరుణ్, సురేందర్, బషీర్ రాజు,చోటూ, జబ్బార్, హైదర్ అలీ, ఖాజా అలీ, ఘని,వాజిద్, రాకేష్, నవీన్, ధనుజ, స్రవంతి,రామ, సమీనా, విజయ, సోనీ తధితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం ? నిరంతరం పోరాటం : పి జె ఏ.

హైదరాబాద్, అక్టోబర్ 9 (వాయిస్ టుడే బ్యూరో) జర్నలిస్టుల సమస్యలు పరిష్కారంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ పిజేఏ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జర్నలిస్ట్ లకి ప్రత్యేక రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలని, జర్నలిస్టులకు రావలసిన న్యాయమైన డిమాండ్లలో అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్ట్ లకి హెల్త్ కార్డులు కార్పొరేట్ ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, కరోనా సమయంలో నిలిపివేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని, అక్రిడేషన్ తో, సంబంధం లేకుండా జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందించాలని, జర్నలిస్టుల పక్షాన పని చేయాల్సిన సంఘాలు యాజమాన్యాలకు, తొత్తులుగా పని చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో జర్నలిస్ట్ సంఘాలను ఐక్యం చేసి సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు వీరాంజనేయులు తెలిపారు.

ఆటోనగర్ కార్గో ఏజెంట్ అవార్డ్ గ్రహీత పారంద సాయి

ఎల్ బి నగర్ (వాయిస్ టు డే) ఎల్.బి నగర్ లోని ఆటోనగర్ లో ఉన్న కార్గో,లాజిస్టిక్ సర్వీస్ (హైదరాబాద్ రీజియన్) కు చెందిన అన్ని ఏజెంట్ల కన్నా ఆటోనగర్ లో ఉన్న కార్గో ఏజెంట్ పారంద సాయి అత్యధికంగా బిజినెస్ నిర్వహించినందుకు మరయు ముఖ్యంగా కస్టమర్లకు మంచి సర్వీస్ అందిస్తున్నందుకు శ్రీ వీ.సి సజ్జనర్ (ఐ.పీ.ఎస్) టీ.ఎస్.ఆర్టీసీ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా పారంద సాయి గారికి మరయు వారి కుటంబసభ్యులకు ఉత్తమ అవార్డును అందజేశారు. అదేవిధంగా కస్టమర్లకు ఉత్తమమైన సేవలందిస్తున్నందుకుగాను వారికి అభినందనలు తెలియజేసి ఇంకా ఉన్నత స్థాయికి చేరే విధంగా సేవలందించాలని మరియు పారిశ్రామికవేత్తలకు అతి చేరువలో ఉన్న కార్గో సర్వీస్ ను వినియోగించుకోవాలని మీ మీ పార్సెలను క్షేమంగా భద్రంగా చేరవేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్గో బిజినెస్ హెడ్ సంతోష్ కుమార్,గిరి మహేష్ కుమార్,అమరేందర్ రాజు,శ్రవణ్ కుమార్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

20వ శతాబ్దపు నిప్పుకణం, విప్లవ కెరటం ఎర్నోస్టో చే గువేరా

స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కులకోసం ఉద్యమించాలి.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.

బోడుప్పల్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే) : సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో కార్యాలయం వద్ద చేగువేరా 56 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరై , ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ. చేగువేరా పేరు వింటేనే నరనరాల్లో చైతన్యం ప్రవహిస్తుంది. యుద్ధానికి సిద్ధమై వెన్నెముక నిటారుగా చేగువేరా అని హృదయం కలవరిస్తుంది. దేహం నలుమూలల అణువణువు నిప్పు రవ్వై వెలిగిపోతుంది.

ఎర్నోస్టో చే గువేరా 1928 జూన్ 14 న అర్జెంటీనా దేశంలో రోసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తి చేసిన అనతి కాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బ్రతుకులు మార్చడం కోసం ఏ మెడిసిన్ ఇవ్వగలం అని మదనపడుతున్న తరుణంలో 1955 మెక్సికో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫెడల్ కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్ గా చేరాడు.దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది విప్లవ

గెరిల్లా దళానికి నాయకుడయ్యాడు. క్యూబా స్వాతంత్ర్యం కోసం ఆస్థమా వ్యాధిని సైతం లెక్క చేయకుండా చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు. 1959 లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో చేగువేరా పరిశ్రమల మంత్రిగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా,రక్షణ కేంద్రాల అధిపతిగా, ఆర్థిక, మైత్రి బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలను తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు. 1965 లో క్యూబాని వదిలి ఎన్నో దేశాలను తిరిగాడు. బొలివియా ప్రజలను విముక్తి చేసే బాధ్యతని తన భుజాలపై వేసుకొని "కమ్యూనిస్ట్ గెరిల్లా దళాన్ని" స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. బొలివియా నియంత సైన్యాన్ని గడగడలాడించాడు. ఆ క్రమంలోనే అమెరికా ఆయుధ సంపత్తుఅంత బొలివియా సైన్యానికి మద్దతు పలికి కుట్రపన్ని 1967 అక్టోబర్ 9 న చే ని మట్టుబెట్టడం జరిగింది. ఆయన పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత, విద్యా, ఉపాధి, ఆర్థిక, సామజిక" అసమానతలపై పోరాటాలు కొనసాగించాలని తెలియజేయడం జరిగింది.

ఘనంగా కాన్షిరాం వర్ధంతి

సికింద్రాబాద్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి) బహుజన రాజ్యాధికార పితామహులు మైనారిటీ అగ్ర వర్ణ పేదల ఆశాజ్యోతి బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్య కాన్షీరాం 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే కాన్షిరాం వర్ధంతి సభకు బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గ కమిటీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి ఎడ్ల పరమేశ్వర్, మల్లెపోగు విజయ్ రాజ్, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు గందమల్ల శ్రీనివాస్ అధ్యక్షతన, భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరిన బీఎస్పీ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి గౌడ సుదర్శన్, జిల్లా అధ్యక్షులు బానోత్ రవేందర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటుకల అంబెడ్కర్ జిల్లా కోశాధికారి కసుకుర్తి శ్రీహరి, ఆటో యూనియన్ అధ్యక్షులు పల్లెర్ల రవి, చిలుకనగర్ మహిళ కన్వీనర్స్ రేణుక, స్వరూప లక్ష్మరెడ్డి ,శ్రీకాంత్, గణేష్, ఉమ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు

జనగామ జిల్లా, రఘునాథపల్లి, అక్టోబర్ 9 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రైతు బంధు సమితి చైర్మన్ గా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని రైతుబంధు కార్యాలయం నందు రాజయ్య బాధ్యతలు చేపట్టగా బిఆర్ఎస్ పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వై.కుమార్ గౌడ్, జిల్లా నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్, నిడిగొండ గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పారపు బాబురావు, మండల కోఆర్డినేటర్ తిప్పరపు రమ్య, వార్డ్ నెంబర్ నరేష్, బండి కుమార్ గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల రుణమాఫీ జాప్యం లేకుండా

ఖాతాల్లో జమ చేయాలి

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బండ రాజిరెడ్డి

కరీంనగర్ అక్టోబర్ 09(వాయిస్ టుడే)లక్ష వరకు రుణమాఫీ జాప్యం లేకుండా రైతులందరికీ వెంటనే జమ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బండ రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బండ రాజిరెడ్డి మాట్లాడుతూ 2018 డిసెంబర్ 11 నాటికి బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు విడతల లో అమలు చేస్తామని ప్రకటించింది. కానీ ప్రభుత్వం నాలుగు విడతల లో రుణమాఫీ చేయలేదు .రైతులు, రైతు సంఘాలు నిరంతరంగా రుణమాఫీ ఏకకాలంలో చేయాలని లేని పక్షంలో వడ్డీ భారం తడిసి మోపెడు అవుందని డిమాండ్ చేసినా, పోరాడినా రాష్ట్ర ప్రభుత్వ స్పందించలేదు . కేవలం 25 వేల వరకు పంట రుణాలు పొందిన వారికి 2020 వ సంవత్సరంలో మాఫీ చేసింది. 50,000 వరకు రుణమాఫీ చేస్తామని ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినా కేవలం ఐదు శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు.నేడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ 45 రోజులలో చేస్తామని ప్రకటించారు.కానీ ఇప్పటివరకు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదు. బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా రైతులు తిరుగుతున్నారు. ఆందోళన పడుతున్నారు.

రుణమాఫీకి అవసరమైన మొత్తం డబ్బును బ్యాంకులకు జమ చేసి వెంటనే రుణమాఫీ చేయాలని, రుణమాఫీ చేయడంలో ఎదురవుతున్న సాంకేతిక పరమైన ఇబ్బందులను వెంటనే తొలగించటానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం సందర్భంగా నరేంద్రమోదీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, రైతులకు మద్దత్తు ధర చెల్లించాలని అన్నారు.

తరగతి గది నిర్మాణానికి 8 లక్షల విరాళం

కరీంనగర్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే): కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతీ విద్యాపీఠం కు చెందిన శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నూతన భవన నిర్మాణం కోసం తుమ్మనాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ కొండపల్లి వెంగళరావు జ్ఞాపకార్థం వారి బాబాయి శాంతారావు – అనసూయ 8 లక్షల రూపాయలను సోమవారం విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విద్యాపీఠం కార్యవర్గ సభ్యులు ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కోశాధికారి శ్రీరాం మొండయ్య, పూర్వాచార్యులు హన్మంతరావు, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి, విద్యాసమితి సభ్యులు గాజుల రవీందర్, శ్రీరాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన తర్వాతనే అక్కడి నుంచి పంపిస్తాము

జూబ్లీహిల్స్ అక్టోబర్ 9(వాయిస్ టుడే) సారథి సొసైటీలో గత 20 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అండగా ఉండి రేషన్ కార్డులు ఓటర్ కార్డు సృష్టించి వాళ్లకు నీతివస్త్ర కల్పించి కరెంటు కూడా ఇప్పించి అండగా ఉన్నాడని ఎర్రగడ్డ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ సోమవారం మీడియాతో మాట్లాడుతూ గుడిసెలు వేసుకుని ఉంటున్న వాళ్లకుకి ఎలాంటి అన్యాయం జరగదని వారికి అందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించి అక్కడి నుండి పంపిస్తామని అప్పటివరకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టిఆర్ఎస్ నాయకులు పేద వాళ్ళకి అండగా ఉంటామని. గుడిసెలు వేసుకుని ఉంటున్న స్థలం పూర్తిగా ప్రైవేటు వారిదని దౌర్జన్యంగా గుడిసెలు ఖాళీ చేసి పంపించకుండా టీఆర్ఎస్ నాయకుల ము అండగా ఉంటున్నామని. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసుకోవాలని స్థల యజమానులు వచ్చారని అయితే గుడిసెలు వేసుకుని ఉంటున్న వాళ్లకు ఎలాంటి నష్టం జరిగినా ఊరుకోమని స్థల యజమానులను హెచ్చరించారు.

ఆత్మీయ సమ్మేళనం సభ కార్యక్రమంలో పాల్గొన్న

ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే) : ఉప్పల్ల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని ముచ్చటగా మూడవ సారి కేసీఆర్ ని ముఖ్య మంత్రి గా గెలిపించు కోవాలని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు అన్నారు సోమవారం కాప్రా మల్లారెడ్డి గార్డెన్ లో నిర్వహిం చిన కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్య అతిథిగా బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. బండారి లక్ష్మారెడ్డి ని కాప్రా డివిజన్ నాయకులు మహిళా నాయకురాలు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు డప్పు చప్పులతో కోలాటాలతో నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతు కాప్రా డివిజన్ లోని ప్రజల సమస్యలు తెలుసుకుని సానుకూలంగా స్పందించి వారి సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన మీద నమ్మకంతో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటాయించడం సంతోషకరమని అన్నారు. ఉప్పల్ గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని కారు గుర్తుకు ఓటు వేసి మూడవసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా గెలిపించాలని తెలిపారు.నిర్దేశిత లక్ష్యాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేస్తుంది. సవాళ్లను సమస్యల ను అధిగమిస్తూ ప్రగతి పథంలో తెలంగాణ రాష్ట్రం దూసుకు పోతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు..

వ్యవసాయ రంగానికి ఊతమిస్తూ రైతుబంధు,రైతు బీమా, రుణమాఫీ కి నిధులు కేటాయించడంతో రైతుల నుంచి హర్షాభిరేఖలు వ్యక్తం అవుతున్నాయి. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడానికి మహిళా శిశు సంక్షేమానికి సీఎం కేసీఆర్ తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో గృహిణీలు, పొదుపు సంఘాల మహిళలు సంతోష వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.సకల రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపా లన దక్షతకు నిదర్శనమని అన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తిరుగులేని విజయం సాధిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకు రాలు, ఉద్యమకారులు, కార్యక ర్తలు, పార్టీ శ్రేణులు, మహిళ లు ,తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు వేసుకుని ఉంటున్న వాళ్లకు ఎలాంటి నష్టం జరిగినా ఊరుకోమని స్థల యజమానులను హెచ్చరించారు.

మత్తులో వీరంగం సృష్టించిన దుండగుడు

ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసిన స్థానికులు

మేడ్చల్ ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 9 :– గంజాయి మందు సేవించి ఒక వ్యక్తి అంబేద్కర్ నగర్ ప్రధాన రహదారిపై వీరాంగం సృష్టించిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది అంబేద్కర్ నగర్ రహదారి మీద కూర్చుని మందు అధికంగా సేవించి మద్యం మత్తులో ప్రధాన రహదారి మీదుగా ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఒక వ్యక్తిని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి అతని గొంతుపై కత్తి పెట్టి బెదిరింపుకు గురిచేసిన సందర్భంలో స్థానికులు మద్యం మత్తులో ఒళ్ళు తెలవకుండా ప్రవర్తిస్తున్న దుండగున్ని చితకబాది ప్రధాన రహదారిపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నిరసనకారులు గతంలో అల్వాల్లో పోలీస్ స్టేషన్ ఉన్నప్పుడు ఇంత దారుణమైన సంఘటనలు ఈనాడు జరగలేదని నేడు జవహర్ నగర్ ప్రాంతంలో అంబేద్కర్ నగర్ కు కూత వేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ గంజాయి బెల్ట్ షాపులను అరికట్టకపోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు దుండగున్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

మందమర్రి లో స్నేహితులే అండగా ఉపాధి

రామకృష్ణాపూర్, అక్టోబర్ 09(వాయిస్ టుడే) ఉపాధి కోల్పోయిన చిన్న నాటి దోస్త్ కు స్నేహితులే అండగా ఉపాధి కల్పించిన గొప్ప సంఘటన మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో చోటుచేసుకుంది. జాతీయ రహదారి నిర్మాణంలో పాత బస్టాండ్ లో ఉన్న పంచర్ షాప్ తొలగించడంతో ఉపాధి కోల్పోయిన మిత్రునికి అండగా పూర్వ విద్యార్థులు నిలిచారు. పట్టణంలోని ఒర్రెగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1979–80 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు వారి మిత్రుడైన సర్దార్ సుర్జీత్ సింగ్ కు 25వేల రూపాయలతో షాపు కొనుగోలుకు, సామాగ్రి కొనుగొలు కొరకు మరో25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మీ పూర్వ విద్యార్థులు అందరూ మీ స్నేహితుల మంచి,చెడు విషయాలను తెలుసుకుంటూ ఉండాలని సూచించారు.ఎం కన్వెన్షన్ హాల్లో నేడు నిర్వహించే పూర్వ విద్యార్థుల ద్వితీయ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు సకాలంలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏ రాజయ్య, ఎల్ చంద్రమౌళి, టి శ్రీవాణి, సముద్రాల శంకర్, ఎం కాంతారావు, ఎన్ నాగరాజు, పి వెంకటస్వామి, బి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

మేడిపల్లి ఇన్స్పెక్టర్ సైదులు,(ఎస్సై) కృష్ణయ్య

మేడిపల్లి, అక్టోబర్ 09 (వాయిస్ టుడే) : తల్లిదండ్రుల కలలను నెరవేర్చుకునేందుకు మొదటి అడుగు బిడ్డల విద్యాభ్యాసంతోనే ప్రారంభం అవుతుంది. క్రమశిక్షణ కలిగిన విద్యతోనే లక్ష్యాన్ని చేరుకోవచ్చు. జ్ఞానజ్యోతి విద్యాసంస్థలు బి. ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన స్వాగత పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా విద్యార్థులకు పలు సూచనలు చేయడం జరిగింది.

యవ్వన దశలో విద్య అనేది భవిష్యత్ కలల సాకరంలో మొదటి దశ. ఆకర్షణలకు లోనూ కాకుండా చేస్తున్న పనిలో ప్రభితవంతులుగా ఎదగాలి.వ్యక్తిగత క్రమశిక్షణ/ అలవాట్ల వల్ల నలుగురుకీ ఆదర్శంగా ఉండాలి. ప్రారంభం నుండే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి. ప్రస్తుత రంగుల / మాయ ప్రపంచంలో టెక్నాలజీనీ అవసరం మేరకు ఉపయోగించుకోవాలి కానీ దానికి బానిసలుగా మారవద్దు. పేదరికం నుండి కష్టపడి గొప్ప స్థాయికి ఎదిగిన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్లో నలుగురికి మార్గంగా ఉండాలే తప్ప నలుగురి ముందు నవ్వుల పాలు అయ్యేలా ఉండకూడదు. కష్టం/ భాద కలినప్పుడు ఇతరులతో పంచుకోవాలి తప్ప చిన్న చిన్న వాటికే కృంగిపోయి జీవితాలను కోల్పోవద్దు. ఆత్మహత్యలకు దూరంగా ఉండాలి. లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఎదురయ్యే చిన్న చితక సమస్యలకు పరిష్కార మార్గాలు చూసుకోవాలి తప్ప తప్పుడు మార్గాల వైపు లేదా సులభ పద్ధతులు షార్ట్ కట్ వైపు పయనించి యువత జీవితాలను కోల్పోవద్దు. ఇట్టి కార్యక్రమంలో కృష్ణయ్య గారు కూడా భాగమై ఒక అధికారిగా ఎదగడానికి పడిన కష్టాలను విద్యార్థులకు వివరించి, సైబర్ నేరాస్తుల భారీ నుండి బయట పడడానికి చాలా విలువైన సూచనలు ప్రత్యక్ష ఉదహారణలతో వివరించడం జరిగింది. అలాగే జ్ఞానజ్యోతి విద్యాసంస్థల చైర్మన్ %ఉ% శ్రావణి భాస్కర రెడ్డి, మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మలత మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలు, కోర్సుల ఎంపిక మరియు కళాశాలలో అందిస్తున్న సౌకర్యాలు మరియు విద్యా వసతుల గురించి తెలియచేయడం జరిగింది.

రాబోయే రోజుల్లో మంచి విద్యార్థులను తయారు చేయడానికి మరిన్ని విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముందు వరుసలో ఉంటామని తెలియజేశారు.

నేటి యువతకు చేగువేరా స్ఫూర్తి

నేటి తరం వైద్యులు ఉచిత వైద్యం అందించాలి.

డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిరుపతి, శ్రీకాంత్

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 09(వాయిస్ టుడే): సామ్రాజవాదుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి పెట్టుబడుదారి వ్యవస్థపై విరోచితమైన పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడు చేగువేరాని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిలు జి తిరుపతి జి శ్రీకాంత్ అన్నారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో చేగువేరా 56వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తిరుపతి శ్రీకాంత్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ క్యూబా దేశంలో బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛ కోసం పోరాడిన చేగువేరా ఉద్యమ స్ఫూర్తి నేటి విద్యార్థి యువత కొనసాగించాలని అన్నారు. సాయుధ ఉద్యమమే మార్గమని నమ్మి ఉద్యమాలు నడిపిన విప్లవకారుడు చేగువేరా అని అన్నారు. లాటిన్ అమెరికా సామ్రాజ్యవాదుల గుండెల్లో రైలు పరిగెత్తి పెట్టుబడి దారి వ్యవస్థపై విరోచితమైన పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు చేగువేరాని కొనియాడారు. బుల్లెట్ యాత్ర చేస్తున్నప్పుడు ఆస్తమా వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులు పంపిణీ చేసి ఎంతోమంది పేద ప్రజలను కాపాడిన ఘనత చేగువేరాదని అన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులకు ఘనంగా సన్మానం

లిగంభీరావుపేట, అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): గంభీరావు పేట మండలంలోని మల్లాడిపేట గ్రామ యువకులకు సోమవారం రోజు శాలువాలతో సత్కరించారు. మల్లారెడ్డిపేటకు చెందిన ముగ్గురు గ్రామస్తులకు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శెట్టి రవి, పత్యం తిరుపతి బాల్ నర్సు ప్రతాపరెడ్డి మల్లారెడ్డిపేట యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మీసక్షేత్రం
హైదరాబాద్
మంగళవారం, 10 అక్టోబరు, 2023

తేనెటీగలు కూరగాయల పెంపకం సాగుతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

ఎల్ఈడీపి శిక్షణను ప్రారంభించిన నాబార్డ్ ఏజీఎం ఎస్ జయప్రకాష్

చొప్పదండి:కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం మల్లన్నపెల్లి గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకం,కూరగాయల సాగు పెరటి తోటల పెంపకంపైన ఎల్ఈడీపి శిక్షణ కార్యక్రమాన్ని నాబార్డ్ ఏజీఎం ఎస్ జయప్రకాష్ ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏజియం మాట్లాడుతూ ఈ తేనె టీగల పెంపకం ద్వారా మంచి ఆర్థిక చేయూతను మహిళలు పొందవచ్చును 10రోజుల శిక్షణ కాలంలో స్టఫ్ అండ్ తోపాటు వారికి తేనెటీగల బాక్సులను,కూరగాయ విత్తనాలను నాబార్డ్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు.ఈ తేనెటీగలను ఎక్కువగా పెంచడం ద్వారా ఎక్కువ తేనె ఉత్పత్తిని చేయవచ్చును స్వచ్ఛమైన తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని,అలాగే పిఎం ఎఫ్ఎం మీద సబ్సిడీ కూడా బ్యాంకుల ద్వారా అందించడం జరుగుతుందన్నారు.ఈ 120మంది మహిళలకు 10రోజులపాటు నాలుగు గ్రామాలు గుమ్లాపూర్ మల్లనపల్లి కాట్నపల్లి సంబేపల్లి గ్రామాలలో 30మందికి ఒక బ్యాచ్ చొప్పున శిక్షణను నిపుణులైన రిసోర్స్ పర్సన్ లేదారా అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ తేనెటీగల పెంపకం మరియు కూరగాయల సాగు రెండింటికి దగ్గర సంబంధం ఉంటుంది అలాగే శిక్షణ తీసుకున్న వారికి కూరగాయ విత్తనాలు అందించడం జరుగుతుంది అని జిల్లా పరిశ్రమల శాఖ డిఆర్పి సాయినాథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం నర్మద, వెలుగు సిసి శ్రీనివాస్,గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,జన వికాస ప్రతినిధులు రాజు,సుజాత, గుమలాపూర్ సీఈవో శ్రీనివాస్, ఫ్యాక్ట్స్ డైరెక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికై దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, అక్టోబర్ 09 (వాయిస్ టుడే): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం లో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్. జాన్ మిల్టన్ గారు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. ఈనెల 10 మరియు 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. 12వ తేదీ ఉదయం 10 నుండి అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ , డెమో క్లాసు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడిస్తామని అన్నారు. ఇంగ్లీష్, కామర్స్, ఫిజిక్స్, తెలుగు సబ్జెక్టులకు ఒక్కొక్క పోస్టు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. జనరల్ అభ్యర్థులకు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ నందు 55% మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు గ్రాడ్యుయేషన్ నందు 50% మార్కులు తప్పనిసరిగా కలిగి ఉండవలెనని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పీహెచ్డీ, నెట్ లేదా సెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి!

ఐటిడిఏ కార్యాలయం ఎదుట ధర్నా

భద్రాచలం, అక్టోబర్ 09 (వాయిస్ టుడే): తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజనులు డిమాండ్ చేశారు. సోమవారం భద్రాచలం ఐటిడిఎ కార్యాలయం ఎదుట దుమ్ముగూడెం, ములకలపల్లి, దమ్మపేట మండలాలకు చెందిన ఆదివాసీలు ధర్నా లో పాల్గొన్నారు. తరతరాలు గా సాగు చేస్తున్న తమ భూములకు ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ ధర్నా లో టి ఎ జీ ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ఎన్నికలు లోపు పోడు భూములకు పట్టాలు ఇవ్వకుంటే రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడిస్తామని అన్నారు. ములకలపల్లి, దమ్మపేట మండలం లో ఫారెస్ట్ అధికారులు పోడు సాగు చేస్తున్న ఆదివాసీల పైన దాడులు చేస్తున్నారని ఆరోపించారు. వేసిన పంటలను ఫారెస్టు, పోలీసు అధికారులు కలిసి పీకి వేశారని అన్నారు. సంబంధిత అధికారి ఏపీఓ దేవిప్రాజు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సున్నం గంగ, కొండపల్లి శ్రీధర్, మర్మం చంద్రయ్య, బి. రమేష్, ముదిగొండ రాంబాబు, యాస నరేష్, కాకా రమేష్, సోంది నరసింహారావు,గౌరీ నాగేశ్వరరావు, పాయం ధర్మయ్య, చంద్రకళ, కనకమ్మ, రామమ్మ ,శ్రీదేవి, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు!

భద్రాచలం, అక్టోబర్ 09 (వాయిస్ టు డే) భద్రా చలం అసెంబ్లీ నియోజవర్గ పరిధి లోని చర్ల మండలం లో సోమవారం ఇతర పార్టీలకు చెందిన అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఒక ప్రకటన లో ఈ విషయం వెల్లడించారు. చర్ల మండలంలోని మారుమూల గ్రామాలైన పూసుగుప్ప, వద్దిపేట, ఉంజుపల్లి, వెంకట చెరువు, కందిపాడు గ్రామాలకు చెందిన పలువురు పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ లో చేరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారికి ఎంఎల్ఏ పొదెం వీరయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో పాతచర్లకు చెందిన వానపల్లి శ్రీను, మాత వాసు తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

భద్రాచలంలో కరకట్ట నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అజయ్

ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందు హడావిడి గా మంత్రి పర్యటన !

భద్రాచలం, అక్టోబర్ 09 (వాయిస్ టుడే): భద్రాచలం లో గోదావరి వరద ముంపు ను నివారించేందుకు సుభాష్ నగర్ కాలనీ వద్ద రూ.38 కోట్లతో నిర్మించనున్న మిగులు కరకట్ట నిర్మాణ పనులకు సోమవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటన రావడానికి కొన్ని గంటల ముందు హడావిడి గా మంత్రి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసేరు. చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం, వాజేడు మండలాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కూడా భద్రాచలం లో ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్దనే మంత్రి శంఖుస్థాపన చేసినట్లు గా ప్రకటించడం విశేషం !

భద్రాచలం పట్టణంలో రూ.2.60 కోట్లతో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.50 లక్షలతో నిర్మించనున్న సమగ్ర కూరగాయల మార్కెట్ సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలో రూ .1.10 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు %డ% సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక ఏరియా హాస్పిటల్ నందు రూ.21.50 లక్షలతో నిర్మించిన కిచెన్ కాంప్లెక్స్ ను, సీసీ రోడ్స్ తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు%డ% సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చర్ల గ్రామ పంచాయతీ నందు రూ.50 లక్షలతో సమగ్ర కూరగాయల మార్కెట్ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చర్ల మండలం నందు రూ.1.50 కోట్లతో నిర్మించనున్న నిర్మించనున్న సీసీ రహదారులు %డ% సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో రూ .1 కోటితో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్ %డ% సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామం నందు రూ .73.50 లక్షలతో నిర్మించనున్న సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గొల్లగూడెం గ్రామంలో రూ .71.50 లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మరికెల గ్రామంలో రూ .38.50 లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.1.66 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు %డ% చెరువుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాజేడు మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పోదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జడ్పీ సీఈఓ విద్యాలత, ఎస్పీ వినీత్, జిల్లా వైద్యాధికారి రవి బాబు, పంచాయతీ రాజ్ డిఈ మంగ్య, ఇరిగేషన్ శాఖ అధికారి వేంకటేశ్వర రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, బిఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పన్నెండవ రోజుకు చేరిన నిరవదిక సమ్మె

పెండింగ్ బిల్లులు చెల్లించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల విజ్ఞప్తి

రాయికల్(వాయిస్ టుడే): తెలంగాణ మధ్యాహ్న భోజన పథకంకార్మికులయూనియన్(సి ఐ టి యు) అధ్వర్యంలో నిరవదిక సమ్మె పన్నెండవ రోజుకు చేరుకుంది తహసీల్దార్ కార్యాలయం ముందట సమ్మె శిబిరంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతూ ప్రకటించిన జి.వో ఎంఎస్.నెం.? 8 ప్రకారం ఏరియర్స్ సహా చెల్లించాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల విడుదల చేసు. కోడి గుడ్డుకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని గ్యాస్ కు సబ్సిడీకి ఇస్తు, మెనూ ఛార్జీలు పెంచాలని అన్నారు. మరియు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి. వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పిస్తూ కాటన్ బట్టల యూనిఫామ్ ఇస్తు, సామాజిక భద్రత కల్పించి పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ. మరియు ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వద్దు. కనీస వేతనం రూ 26,000, ప్రమాద భీమా రు 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలి వెరి లక్ష్మి, లవుడ్య నిలాబాయి, గుండ శంకరమ్మ, దొంతుల పద్మ,కల్లూరు రాధ, మ్యకల శారద, వాసాల కమల ఆత్రం గంగామణి పాల్గొన్నారు.

బీఎస్పీ పార్టీ జగిత్యాల అభ్యర్థిగా న్యాయ వాది పుప్పాల వనిత?

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణానికి చెందిన మహిళ న్యాయవాది పుప్పాల వనిత పేరును జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఎస్పీ పార్టీ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అనాతి కాలంలోనే న్యాయవాదిగా గుర్తింపు తెచ్చుకొని సామాజిక రాజకీయ సేవా రంగాలలో ముందుండే ఆమె న్యాయవాద రక్షణ చట్టం కోసం పలుమార్లు ఉద్యమించారు,ఆమె భర్త న్యాయవాది అల్లే పురుషోత్తం తెలంగాణ సామాజిక బహుజన ఉద్యమకారులు కావడం వీరికి కలిసొచ్చే అంశం ఎప్పుడు యువతకు ప్రాధాన్యమిచ్చే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈమె పేరును ఖరార్ చేస్తారని వారు ఆశిస్తున్నారు

మల్లన్న సాగర్ లో చేప పిల్లలను విడుదల చేసిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

దుబ్బాక (వాయిస్ టుడే) అక్టోబర్ 9: తొగుట మండలంలోని తుక్కాపూర్ వద్ద మల్లన్న సాగర్ రిజర్వాయర్లో 22 లక్షల చేప పిల్లల దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు విడుదల చేశారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ లో చేపల పెంపకం కై అవకాశం ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులు చేస్తున్న పోరాటం ఫలించింది మల్లన్న సాగర్ రిజర్వాయర్ లో చేపల పెంపకం కోసం అవకాశం ఇవ్వాలని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వంపై పలుమార్లు ఈ ప్రాంత మత్స్యకారుల తరపున డిమాండ్ చేయడం జరిగింది ముంపు గ్రామాలతో పాటు ఈ ప్రాజెక్టులో నష్టపోయిన తగుట మండల ముదిరాజ్ సోదరులకు కొత్త సొసైటీ నిర్మాణానికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ ప్రాంత మత్స్యకారులు అదే విషయంపై హైకోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం మేనేమేశాలు లెక్కిస్తుందని మండిపడ్డారు చివరికి తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ప్రాంతం ముదిరాజ్ సోదరులు మరియు మత్స్యకారుల ఐక్యతకు తలోగి చేపలు పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు సొసైటీ సభ్యులందరికీ గతంలో రద్దు అయిన సభ్యత్వాన్ని తిరిగి ఇవ్వాలి మల్లన్న సాగర్ లో చేపలు పట్టడానికి మత్స్యకారులకు పూర్తి హక్కు ఇవ్వాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు అన్ని గ్రామాల సభ్యులకు తిరిగి సభ్యత్వం వచ్చే విధంగా చూడాలని సంబంధిత మత్స్యశాఖ అధికారులను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆదేశించారు.

హడావిడి శంకుస్థాపనలుతో ప్రజలను మోసం చేస్తున్నారు: ఎమ్మెల్యే పోదెం వీరయ్య

భద్రాచలం, అక్టోబర్ 09 (వాయిస్ టుడే): బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం ప్రాంతంలో ఓట్ల రాజకీయాలు తప్ప, అభివృద్ధి పనులు శూన్యం అని ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. ఖమ్మం మున్నేరు వాగు పొంగితే హడావుడిగా 690 కోట్లు ప్రభుత్వం నుంచి శాంక్షన్ చేపించుకున్న మంత్రికి భద్రాచలం గోదావరి వరద బాధితులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సోమవారం భద్రాచలంలో మంత్రి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఒకటి, రెండు గంటల్లో ఎన్నికల కోడ్ విడుదలవుతుందనగ హడా వీడి గా చేసిన శంకుస్థాపనలపై భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య ఒక ప్రకటన లో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసేరు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే భద్రాచలం ప్రజలను మోసం చేసే ఎత్తుగడలో భాగంగానే మంత్రి శంకుస్థాపనలకు వచ్చారని అన్నారు. కేవలం శిలాఫలకాలు పెట్టి శంకుస్థాపనలు చేస్తే పనులు పూర్తవుతాయా, పనులు ప్రారంభానికి కావలసిన నిధుల కేటాయింపు జరగలేదని ఎమ్మెల్యే తెలిపారు. పనులు చేయడానికి టెండర్లకు పిలవకుండా పనులు ఎలా జరుగుతాయి అని విమర్శించారు. 100 కోట్లు,1000 కోట్లు అని చెప్పి భద్రాచలం ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తే, అవ్వని పనులకు శంకుస్థాపనలు చేయటానికి మంత్రులు బయలుదేరారు.ఖమ్మంలో మున్నేరు వాగు పొంగి అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హుటాహుటిన ప్రభుత్వంతో చర్చలు జరిపి 690 కోట్లు మున్నేరు సైడ్ వాల్ నిర్మాణం కోసం శాంక్షన్ చేయించుకున్నారు. భద్రాచల నియోజకవర్గ ప్రజలు ప్రతి ఏడు గోదావరి వరదలతో వారి జీవితాలు చిన్న భిన్నం అవుతున్న ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా కళ్ళకు ఎందుకు కనిపించడం లేదు.

మున్నేరు వరద బాధితులకు ఒక న్యాయం,భద్రాచలం గోదావరి వరద బాధితులకు ఒక న్యాయమా మంత్రిగారు సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు. భద్రాచలం ప్రజలను మొన్నటి వరకు నిపుణుల కమిటీ పేరు చెప్పి మోసం చేశారు.ఇప్పుడు ఎన్నికల కోడ్ సమీపిస్తున్న వేళ శిలాఫలకాలు శంకుస్థాపనలు చేసి భద్రాచల ప్రాంతానికి ఏదో చేసేసినట్టుగా ప్రజలను ఓట్లు అడగటానికి సిద్ధమయ్యారు.భద్రాచలం ప్రజలు జ్ఞానవంతులు,విజ్ఞులు మీ మోసపూరిత నాటకాలతో, మాయ మాటలతో ఇక్కడి ప్రజలను ఇంక మీరు మభ్యపెట్టలేరు రానున్న ఎన్నికల్లో ఓటమి ఆయుధం ద్వారా మాయమాటలు చెప్పిన మీ నాలుకలను తెగ నరకడం ఖాయం అని ఆయన హెచ్చరించారు.

రైతుల రుణమాఫీ జాప్యం లేకుండా ఖాతాల్లో జమ చేయాలి

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బండ రాజిరెడ్డి

కరీంనగర్ అక్టోబర్ 09(వాయిస్ టుడే)లక్ష వరకు రుణమాఫీ జాప్యం లేకుండా రైతులందరికీ వెంటనే జమ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బండ రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బండ రాజిరెడ్డి మాట్లాడుతూ 2018 డిసెంబర్ 11 నాటికి బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు విడతల లో అమలు చేస్తామని ప్రకటించింది. కానీ ప్రభుత్వం నాలుగు విడతల లో రుణమాఫీ చేయలేదు .రైతులు, రైతు సంఘాలు నిరంతరంగా రుణమాఫీ ఏకకాలంలో చేయాలని లేని పక్షంలో వడ్డీ భారం తడిసి మోపెడు అవుందని డిమాండ్ చేసినా, పోరాడినా రాష్ట్ర ప్రభుత్వ స్పందించలేదు . కేవలం 25 వేల వరకు పంట రుణాలు పొందిన వారికి 2020 వ సంవత్సరంలో మాఫీ

చేసింది. 50,000 వరకు రుణమాఫీ చేస్తామని ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినా కేవలం ఐదు శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు.నేడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ 45 రోజులలో చేస్తామని ప్రకటించారు.కానీ ఇప్పటివరకు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదు. బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా రైతులు తిరుగుతున్నారు .ఆందోళన పడుతున్నారు .రుణమాఫీ కి అవసరమైన మొత్తం డబ్బును బ్యాంకులకు జమ చేసి వెంటనే రుణమాఫీ చేయాలని, రుణమాఫీ చేయడంలో ఎదురవుతున్న సాంకేతిక పరమైన ఇబ్బందులను వెంటనే తొలగించటానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు.

రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం సందర్భంగా నరేంద్రమోదీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, రైతులకు మద్దత్తు ధర చెల్లించాలని అన్నారు.గత సంవత్సరం యాసంగి సీజన్లో అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించలేదని,వెంటనే చెల్లించాలని రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పటేల్, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు ఉపాధ్యక్షుడు కాంతాల తిరుపతి రెడ్డి నాయకులు శ్రీమంతు వెంకటరాజం,శ్రీనివాస్,రాజయ్య, మల్లేశం, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వినతి పత్రం అందజేత

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ గ్రామంలో మైనార్టీ శాఖ ద్వార ప్రభుత్వం ఇచ్చిన కుట్టు మిషన్ ల పంపిణీ లో అక్రమాలు జరిగాయని ఆర్థికంగా ఉన్నవారికి కుట్టుమిషన్లు ఇచ్చి అసలైన లబ్ధిదారుల అన్యాయం చేశారని బాధితులు తాహాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యుం కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జకిర్, సోహెల్, ఖాజా , తదితరులు పాల్గొన్నారు.

తరగతి గది నిర్మాణానికి 8 లక్షల విరాళం

కరీంనగర్, అక్టోబర్ 09 (వాయిస్ టుడే): కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతీ విద్యాపీఠం కు చెందిన శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నూతన భవన నిర్మాణం కోసం తుమ్మనాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ కొండపల్లి వెంగళరావు జ్ఞాపకార్థం వారి బాబాయి శాంతారావు – అనసూయ 8 లక్షల రూపాయలను సోమవారం విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విద్యాపీఠం కార్యవర్గ సభ్యులు ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కోశాధికారి శ్రీరాం మొండయ్య, పూర్వాచార్యులు హన్మంతరావు, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి, విద్యాసమితి సభ్యులు గాజుల రవీందర్, శ్రీరాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

మక్తల్ అక్టోబర్ 09 (వాయిస్ టుడే): మక్తల్ పట్టణంలోని మాజీ ఎంపీటీసీ వల్లంపల్లి లక్ష్మణ్ సతీమణి వల్లంపల్లి సులోచన గారి 3వవర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మందికి పైగా అన్నప్రసాద వితరణ చేశారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో కావలి శ్రీహరి ,కోళ్ళ వెంకటేష్, కర్నె స్వామి, వాకిటి శ్యామ్, దేవరింటి నర్సింహ రెడ్డి, సూర్య అంజి,కావలి తాయప్ప(బిల్డర్), మాజీ మార్కెట్ ఛైర్మన్ రాజేష్ గౌడ్,రేణుక నర్సింహ, సుకన్య శేఖర్, కౌన్సిలర్ కొండయ్య,సలామ్ బీన్ ఉమర్, సోంభూపాల్ గౌడ్, బుడప్ప, సీవి నర్సింహ, నరేందర్, నారాయణ, వల్లంపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ లైట్లను ప్రారంభించిన సర్పంచ్ గౌతమ్ రావు

ముస్తాబాద్ అక్టోబర్ .09 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పోతుగల్ గ్రామంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల నుండి నాలుగు లక్షల రూపాయలు గల నాలుగు ఐమాక్స్ లైట్లను గతంలోనే మంజూరు చేశారు. రామాలయం గుడి దగ్గర రెండు,ఎస్సి కాలనీ స్మశాన వాటిక ఆవరణలో హైమాస్ లైట్లు మొత్తం మూడు చోట్ల సోమవారం ఉదయం సర్పంచ్ గౌతంరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహిపాల్,రాజు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణగౌడ్, మండల ఉపాధ్యక్షుడు ఆది శేఖర్,బిజెపి నాయకులు బిక్షపతి, శ్రీశైలం,కిట్టు,శ్రీనివాస్, బిఎంఎస్ జిల్లా కన్వీనర్ ధర్మేందర్,భాను,బిఆర్ఎస్ నాయకులు నాంపల్లి రమేష్, శ్రీనివాస్ గ్రామస్తులు యువకులు. తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఇతర పార్టీ నాయకులు, యువకులు

పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పి

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి

కామారెడ్డి/ బాన్సువాడ, అక్టోబర్ 9 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ నసుర్లబాద్ మండల దుర్కి గ్రామంలో పలువురు ఇతర పార్టీల నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీ పోచారం సురేందర్ రెడ్డి గారి అధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతి బాపూలే కళాశాలలో సమాచార హక్కుచట్టంపై అవగాహన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (వాయిస్ టుడే): కామారెడ్డి మండలంలోని జంగంపల్లి శివారులోని మహాత్మా జ్యోతిబాయ్ పూలే పాఠశాల మరియు కళాశాల లో సమాచార హక్కు చట్టం 2005 యొక్క18వ వార్షిక వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఏ. మణి దీప్తి తెలిపారు. ఈకార్యక్రమానికి సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ %వీ.ూా% సలీం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినిలకు సమాచార హక్కు చట్టం 2005 పైన దరఖాస్తు విధానాన్ని సెక్షన్ 6(1), మరియు మొదటి అపిల్ సెక్షన్ 19(1) మొదలగు విషయాలపై అవగాహన కల్పిస్తూ పేద ప్రజలకు ఇదొక వజ్రాయుధం లాంటిదని అన్నారు. అలాగే 18 సంవత్సరాల క్రితం వచ్చిన ఈ గొప్ప చట్టాన్ని ప్రతి విద్యార్థిని మరియు వారి తల్లిదండ్రులు, భారత పౌరులందరూ వినియోగించుకోవాలని అలాగే ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ పాలన జవాబుదారితనంతో ఉండాలని సూచించారు. విద్యార్థినుల కోరిక మేరకు మరిన్ని మహిళా చట్టాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఇక శ్రీనివాస్ కళాశాల అధ్యాపక బృందం సిహెచ్ పావని, భైరవి, సుప్రియ, లలిత, రాధిక నాగమణి, సింధుజ, భార్గవి లావణ్య, విజయబాయి మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

సెక్యూరిటీ జమీదారుల పునఃశ్చరణ శిక్షణ తరగతులు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో 9 (వాయిస్ టుడే): యస్ & పిసి ట్రైనింగ్ సెంటర్, కార్పోరేట్ నందు 10వ బ్యాచ్ సెక్యూరిటీ జమేదార్ల పునఃశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి శ్రీ సి. శశిధర్ రాజు, చీఫ్ సెక్యూరిటీ అధికారి గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి శిక్షణ అనేది ముఖ్యమని, శిక్షణా కార్యక్రమాల ద్వారా మానసిక, శారీరక ధారుడ్యం, వృత్తి నైపుణ్యం మెరుగు పడుతుందని, నేటి కాలంలో సెక్యూరిటీ అంతా నూతన సాంకేతిక పరికరాలతో ముడి పడి ఉన్నదని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరికీ సాంకేతిక పరిజ్ఞాణముపై పూర్తి అవగాహన ఉన్నపుడే శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుంటూ మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించగలమని, మంచి ఆహారపు అలవాట్లు పెంపొందించుకుంటూ, మంచి ఆరోగ్యంతో సమాజములో అందరికీ ఆదర్శంగా జీవితాన్ని గడుపుతూ యస్ %ఉ% పిసి విభాగానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

శ్రీ జె. వేణుమాధవ్, ఎస్పో టూ జి.యం. (సెక్యూరిటీ) గారు మాట్లాడుతూ, సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించే విధులతో ఉన్నత యాజమాన్యం సంతృప్తిగా ఉందని, దీనిని ఇలాగే కొనసాగిస్తూ, నూతన విజ్ఞానాన్ని పునికి పుచ్చుకుని, అధునాతన సాంకేతిక విజ్ఞానముతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులను కాపాడాలని కోరారు. శ్రీ యం.డి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ అధికారి గారు మాట్లాడుతూ, సెక్యూరిటీ సిబ్బందికి బేసిక్ ట్రైనింగ్, రిఫ్రెషర్ ట్రైనింగ్, ఫస్ట్ ఎయిడ్ %ఉ% ఫైర్ ఫైటింగ్, అన్ ఆర్మ్డ్ కంబాట్ ట్రైనింగ్, ట్రాఫిక్ కంట్రోల్, ఇంటెలిజెన్స్ విభాగాల్లో శిక్షణనివ్వడం జరుగుతుందని, దానిలో భాగంగా, రిఫ్రెషర్ ట్రైనింగ్ లో పి.టి., డ్రిల్, మరియు సెక్యూరిటీ ఆపరేషన్స్ మూడు విభాగాల్లో శిక్షణ నివ్వడం జరుగుతుందని, శారీరక, మానసిక ధారుడ్యం కొరకు పి.టి., డ్రిల్, మరియు సెక్యూరిటీ ఆపరేషన్స్ లో బోధన ద్వారా సెక్యూరిటీకి సంబంధించిన విధులలో నూతన సాంకేతిక విజ్ఞానాన్ని తెలుసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహదపడుతుందని తెలియజేశారు. శ్రీ కె. సత్యనారాయణ, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ గారు వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమములో శ్రీ యన్.వి. రమణ, కార్పోరేట్ జూనియర్ ఇన్ స్పెక్టర్, జమేదార్లు, అన్ని ఏరియాలు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

జుక్కల్ మండలం కేంద్రాన్ని మున్సిపాలిటీగా, రెవెన్యూ డివిజన్ గా మార్చాలి

జుక్కల్ యూత్ ఫోరం 7వ రోజు రిలే నిరాహారదీక్ష

కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానంద్ పాటిల్

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండలం కేంద్రాన్ని మున్సిపాలిటీ గా ,రెవెన్యూ డివిజన్ గా మార్చాలిని జుక్కల్ యూత్ ఫోరం 7వ రోజు రిలే నిరాహారదీక్ష లో పాల్గొన జుక్కల్ యూత్ ఫోరం నాయకులు గాయాక్వాడ్ విఠల్, అయిల్వార్ మారుతి, సాయికర్ణ జాధవ్, బిరదర్ మారుతి, ఆర్మాన్ వారికి సంఘీభావంగా పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షురాలు మాజీ జుక్కల్ ఎమ్మెల్యే అరుణతార, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానంద్ పాటిల్ , బిజెపి మండల అధ్యక్షుడు శివాజీ పటేల్, పవన్, మారుతి, పడంపల్లి ఉపసర్పంచ్ లక్ష్మణ్, పెద్ద ఏడ్గి ఉప సర్పంచ్ ఖండేరావ్, గుండురు సర్పంచ్ దేవిదాస్, బిజెపి నాయకులు ప్రశాంత్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్రాన్, వైఎస్ఆర్సిపి బొర్గి సంజు, యువకులు సంజు, మిలింద్, తదితరులు పాల్గొన్నారు.

రాములు అనారోగ్య పరిస్థితుల్లో ఉండటంతో ఆర్థిక సహాయం అందజేత..

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని మోటార్ రివైండింగ్ యూనియన్ సభ్యులందరూ ఈరోజు మీటింగు ఏర్పాటు చేసుకొని విజయవంతం చేయడం జరిగింది. అదేవిధంగా పిట్లం మండల కేంద్రంలోని సీనియర్ మెకానిక్ రాములు అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నారు. పక్షపాతం జబ్బు కారణం గా అనారోగ్యం స్థితి పాలయ్యారు. అందుచేత మోటార్ రివైండింగ్ యూనియన్ వాలు అధ్యక్షులు వెంకట్, ఉపాధ్యక్షులు హనుమాన్లు, రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ గౌడ్ , క్యాషియర్ బాల్రెడ్డి పటేల్, అదేవిధంగా నయీమ్, యూసుఫ్, హనుమంత్ రెడ్డి, శేఖర్, జగన్, కాశీరాం, విష్ణు, అశోక్, సత్తి, షాదుల్, లాలయ్య, వెంకట్, వినోద్, కృష్ణ రెడ్డి, యూనియన్ సభ్యులందరూ కలిసి రాములు గారికి 10,000రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

పంపిణీకి షెనగ మినుము విత్తనాల సిద్ధం

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని సహకార సంఘంలో రానున్న రబీ (యాసంగి) పంట కొరకు శనగ, మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చైర్మన్ బాలాజీ (బాలు శ్రీహరి) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సెనగ 25 కిలోల బస్తా జేజి 11 ధర 1875 రూపాయలు ఉందన్నారు. మినుములు నాలుగు కేజీల ధర 424 ఉందన్నారు. వైస్ చైర్మన్ యాదారావ్, శివరాజ్ పటేల్, సంతోష్, డాక్టర్ రాజు, బొమ్మల లక్ష్మణ్, గణేష్ గొండా, సచిన్, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

రమేష్, మహమ్మద్ హైమద్‌లకు సన్మానం

ముస్తాబాద్ అక్టోబర్ .09 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలోని చిగురు రమేష్,మహమ్మద్ హైమద్ మొన్న వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఏఆర్ ఉద్యోగం సాధించిన సందర్భంగా వారికి గ్రామస్తుల సమక్షంలో గౌతమ బుద్ధ నేషనల్ అవార్డు గ్రహీత బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగరాజు కార్యక్రమంలో పాల్గొని వారికి సన్మానంతో అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 9(వాయిస్ టుడే): ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా ఆమలుచేయుటపై దిశా నిర్దేశం చేయుటకు నోడల్ అధికారులు, వివిధ బృందాలు, తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సన్ లో మాట్లాడుతూ 24 గంటలలోగా ప్రభుత్వ భవనాలపై రాజకీయ పార్టీలకు ప్రచారాలకు సంబంచించి ఉన్న పోస్టర్లు, బ్యానర్లు,ఫ్లెక్సీలు, ఫ్లాగ్స్ వెంటనే తొలగించాలని, శిలా విగ్రహాలను కప్పి ఉంచాలని సూచించారు. అదేవిధంగా పబ్లిక్ స్థలాలలో ఉన్న వాటిని 48 గంటలలోగా, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న వాటిని 72 గంటలలోగా తొలగించాలని తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మునిసిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ సంక్షేమ శాఖల అధికారులకు సూచించారు. ప్రగతి ఉన్న పనులు కొనసాగిస్తూ , ప్రారంభం కానీ పనులు, టెండరు దశలో ఉన్నవి మొదలు పెట్టవద్దని, వాటి జాబితాలను 72 గంటలలోగా అందజేయవలసినదిగా ఆదేశించారు.లైసెన్స్ పొందిన ఆయుధాలను డిపాజిట్ చేసేలా చూడాలన్నారు. కరపత్రాలు, పోస్టర్ల ముద్రణకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్ ఉంటేనే ముద్రించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని ముద్రణా సంస్థలను కోరారు. . వ్యయ నియంత్రణపై క్లోజ్ గా మానిటరింగ్ చేయడం జరుగుతుందని, చేసిన ప్రతి ఖర్చుకు రిజిస్టర్ లెక్క చూపవలసి ఉంటుందని, ఫ్లైయింగ్ స్క్వాడ్ నిశితంగా పరిశీలిస్తుందని అన్నారు. ప్రతి నియోజక వర్గానికి మూడు టీముల చొప్పున 2 షిఫ్టులలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా వీడియో సర్వైవల్ టీమ్ ప్రతిదీ చిత్రీకరిస్తుందని, కుల,మత వర్గ వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా, వ్యక్తిగత విమర్శలు, వంటివి ఉండరాదన్నారు. ప్రభుత్వోద్యోగులు

ఎవరు కూడా రాజకీయ సంబంధ అంశాలలో, కార్యక్రమాల్లో భాగస్తులై వ్యవస్థకు చెడ్డపేరుతేవద్దని , ఆటువంటి వారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చెందకుండా చూడాలని, వాట్సాప్ గ్రూప్ లు మానిటరింగ్ చేయాలని అన్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరు కృషి చేయాలని, ఎన్నికల నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి మారట్లాడుతూ ఎన్నికల సంఘం నవంబర్ 3 న షెడ్యూల్ ప్రకటిస్తుందని, 10 వరకు నామినేషన్లు స్వీకరించి, 13 న స్క్రూటినీ చేస్తుందని, 15 న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తుందని అన్నారు. నవంబర్ 30 న పోలింగ్, డిసెంబర్ 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని, డిసెంబర్ 5 న ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని అన్నారు. జిల్లాలోని కామారెడ్డి,. యెల్లారెడ్డి, జుక్కల్ నియాజక వర్గాల్లో 6,61,163 మంది ఓటరులున్నారని, ఇందుకోసం 791 పోలింగ్ కేంద్రాలు, 75 రూట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

మహిళల కోసం ప్రత్యేకంగా ప్రతి మండలంలో ఒక మాడల్ పోలింగ్ కేంద్రాన్ని, దివ్యంగుల కోసం నియాజక వర్గం వారీగా మాడల్ పోలింగ్ కేంద్రంతో పాటు యువతను ప్రోత్సహించుటకు మాడల్ పోలింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే జిల్లాలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, కాగా పట్టణ ప్రాంతాలలోని వారు ఇంకా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వీప్ ద్వారా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ.వి.ఏం లపై అవగాహన కలిగించామన్నారు.ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించామన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన అభ్యర్థిని గుర్తించి నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు ఎన్నికల సంఘం స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసిజర్ లో ఎన్నో నిబంధనలు పెట్టిందని అందులో అభ్యర్థి ఎన్నికల ఖర్చు 40 లక్షలకు పరిమితి విధించిందని అన్నారు. ఓటరుకు డబ్బులు,కానుకలు ఇవ్వడం, మభ్యపెట్టడం ప్రలోభాలకు గురిచేయడం, భయపెట్టడం నేరంగా పరిగణించిందని, అతిక్రమిస్తే శిక్షార్హులని అన్నారు. అసత్య వార్తలు వ్యాప్తి చెందకుండా చూడవలసిన భాద్యత మీడియాపై ఉందని అన్నారు. ధ్రువీకరించని ప్రకటనలు ప్రచురించరాదని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల , నోడల్ అధికారులు, తహసీల్దార్లు,, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ మహిళ కు రక్తదానం చేసిన నాగార్తి రమేష్ రెడ్డి

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి సేవా సమితి రక్తదాతలు బాన్సువాడ పట్టణంలోని అపద సమయంలో సాయం అంటే ఆమడ దూరం పోయే ఈ రోజుల్లో సాటి వారు కష్టాల్లో ఉంటే మనకెందుకులే అనే ఇలాంటి టైంలోనూ మానవత్వం చూపిస్తున్నారు. కామారెడ్డి సేవా సమితి రక్తదాతలు బాన్స్ వాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న గర్భిణీ మహిళ కు అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తం మై శిల్ప(25) కి అతీతక్కువ గా పది వెయ్యిల మందిలో ఒకరికి మాత్రమే ఉండే ఏబీ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబసభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో హుటా హుటిన కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం రామేశ్వర్పల్లి గ్రామనికి చెందిన నాగార్తి రమేష్ రెడ్డి సహకారంతో వారికి కావలసిన ఏబీ నెగెటివ్ (PRBC) రక్తం సకాలంలో అందచేసి ప్రాణాలను కాపాడడం జరిగింది. ఒక్క ఫోన్ చేయగానే వెంటనే స్పందించి రక్తదానం చేసినందుకు రమేష్ రెడ్డి కి జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి నవీన్, KBS బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ విశ్వవిద్యాలయ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్‌గా డాక్టర్. సుధాకర్ గౌడ్ నియామకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (వాయిస్ టుడే): తెలంగాణ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఏఎస్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి తెలంగాణ విశ్వవిద్యాలయ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ గా డా.ఆర్.సుధాకర్ గౌడ్ ని నియమించి ఇటీవలే అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన డా. ఆర్.సుధాకర్ గౌడ్ గతంలో మూడు సార్లు ప్రిన్సిపల్ గా, క్రీడల విభాగం సౌత్ క్యాంపస్ ఇంఛార్జి గా ,పలుమార్లు విభాగాధిపతి గా,బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మెన్ గా,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు ప్రిన్సిపల్ గా ఉన్న డా.కవితా తోరన్ బాధ్యతలను డా.సుధాకర్ గౌడ్ కి అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడ్డ డా. సుధాకర్ గౌడ్ యూనివర్సిటీ తనకు అప్పగించిన బాధ్యతలను తప్పకుండా నిర్వరిస్తానని,ప్రతి ఒక్కరూ విధులు సక్రమంగా నిర్వహించేలా పర్యవేక్షిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ప్రతిజ్ఞ, డా.అంజయ్య డా.హరిత, డా.మోహన్ బాబు, డా.నాగరాజు, డా. యాలాద్రీ, డా సునీత, డా.సరిత, డా.నిరంజన్, డా.నర్సయ్య, శ్రీకాంత్, డా.వైశాలి, డా.రమాదేవి, విద్యార్థులు తదితులు పాల్గొన్నారు.

సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

రామకృష్ణాపూర్,అక్టోబర్09,(వాయిస్ టుడే) సోమవారం క్యాతన్ పల్లి లోని ప్రభుత్వ విప్,చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో అమరవాది కి చెందిన రొడ్డ మల్లేష్ కు 47.500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును 05వ వార్డ్ కౌన్సిలర్ జీలకర మహేష్ అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రొడ్డ రమేష్ అనారోగ్యానికి గురై ప్రయివేటు హాస్పిటల్ లో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకోగా,ఆర్థిక భారం పడినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ సిపారస్ చేయగా సి.ఎం.రిలీఫ్ ఫండ్ మంజూరు అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రొడ్డ రమేష్ దంపతులు ముఖ్యమంత్రి కే.సి.ఆర్,ప్రభుత్వ విప్ బాల్క సుమన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందజేస్తుంది

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (వాయిస్ టుడే): దేవునిపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం అల్పాహారం ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి, రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ కే. రవి కాంతారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందజేస్తుందని తెలిపారు. మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఇడ్లీ, పూరి, కిచిడి వంటివి ప్రతిరోజు అందజేయాలని చెప్పారు. విద్యార్థులు ఇష్టపడి చదివి సమాజంలో ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం వండిన అల్పాహారం ను రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలు లింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

అక్టోబర్ 09 హుస్నాబాద్ (వాయిస్ టుడే): హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండల కేంద్రంలోని భీమదేవరపల్లి గ్రామంలో పోలు లింగయ్య వయస్సు 95 సంబీ మాజీ ముదిరాజ్ సంఘము అధ్యక్షులు ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పోలు లింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి. వారి తో పాటుగా పోలు కొమురయ్య, అనిల్ కుమార్, వెంకటయ్య, సాయిచంద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఖానాపూర్ నియోజకవర్గంలో దళితులను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

అంబేద్కర్ సంఘం నాయకులు రాసమల్ల అశోక్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, 09 అక్టోబర్ 23: నిర్మల్ జిల్లా కేంద్రం ఖానాపూర్ మండల విశ్రాంతిభవనంలో కార్యకర్తల సమావేశం లో రాసమల్లా అశోక్ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర. బి ఆర్ ఎస్ ప్రభుత్వం మొదటినుండి దళితులను మోసం చేస్తూనే ఉంది మొదటగా దళితునికి సీఎం చేస్తానని ప్రకటించి మోసం చేసింది దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని ఇవ్వలేదు దళితులకు కేజీ నుండి పీజీ విద్య విషయంలో కూడా మోసం చేసింది అదేవిధంగా దళిత ఓట్లను దండుకోవడానికి మరొక అంశం దళిత బంధు అనే పథకం ద్వారా దళితులను బీఆర్ఎస్ లో బంధించిన ప్రభుత్వం ఖానాపూర్ ప్రజలకు దళిత బంధు రెండవ విడతలో మోసం చేసింది దళిత బంధు పథకం కొరకు అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి దళిత బంధు ఇవ్వకుండా దళితులను మోసం చేస్తూనే ఉంది గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ కొరకు అప్లై చేసుకున్న దళితులకు ఇప్పటివరకు ఎటువంటి ఇండ్లు నిర్మించలేదు ఇలా ప్రతి పథకంలో దళితులను మోసం చేస్తూనే వస్తుంది రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఈసారి బుద్ధి చెప్తారని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో బహుజన్ ముక్తి మోర్చ పార్టీ జిల్లా అధ్యక్షులు సూర్యకాంత్ కామ్లే బక్కురి రవీందర్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రతిపాదికన అసెంబ్లీ సీట్లను కేటాయించాలి

లంబాడా హక్కుల పోరాట సమితి

బానోత్ గోవింద నాయక్

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో, 9 అక్టోబర్ 23: నిర్మల్ జిల్లా కేంద్రం టి ఎన్ జి ఓ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదవ్ అశోక్ నాయక్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాణావత్ గోవింద నాయక్ పాల్గొన్నారు అనంతరం నాయక్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ కల సాకారం అయినా కానీ వెనుకబడిన కులాలకు అసెంబ్లీ సీట్ల కేటాయింపులో మాత్రం అన్యాయం జరిగింది తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన గిరిజన జాతులకు చాలా అన్యాయం జరుగుతుందని మరియు తెలంగాణ. ఉద్యమకారులు తమ ప్రాణాలు సైతం త్యాగం చేసి పోరాడిన కూడా అసెంబ్లీ సీట్ల విషయంలో అన్యాయం జరిగింది అని అన్నారు రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమ కారులను పక్కనపెట్టి ఆ రోజుల్లో ఉద్యమాన్ని వ్యతి రేకించిన నాయకులకు మాత్రం అసెంబ్లీ టికెట్లను కేటాయిస్తున్నాయి ప్రతి దళిత గిరిజన జన ప్రతిపాదికన ఎక్కడైతే మెజార్టీ ప్రజలు ఉన్నారు అక్కడ ప్రతిపాదికనే అసెంబ్లీ సీట్లను కేటాయించాలి అన్నారు. లంబాడా కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన లంబాడీలకు న్యాయ పోరాటాలు కోసం తన ప్రాణాలు త్యాగాలు చేసిన ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ అసెంబ్లీ సీటును కేటాయించాలని అన్నారు. లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్ ఉమ్మడి అదిలాబాద్ కన్వీనర్ బాణావత్ గోవింద్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేశారు. లంబాడ హక్కుల పోరాట సమితి ఉమ్మడి అదిలాబాద్ కన్వీనర్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ ఒకవేళ కాంగ్రెస్ పార్టీ మా గిరిజన పోరాటయోధుడు బెల్లయ్య నాయక్ కి టికెట్ దక్కని ఎడల మా గిరిజనుల పట్ల అన్యాయం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన్ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు సూర్యకాంత్ కామ్లే అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల అశోక్ రవీందర్ ఇదే డిమాండ్ చేశారు

బహుజనులు మాటలవరకేనా? చేతల్లో చూపిస్తారా ?

బిఎల్ఎఫ్ పార్టీ ప్రకటించిన అభ్యర్థులు అందరు బహుజన్లే

పార్టీలకతీతంగా వీరిని గెలిపించేందుకు బహుజన నాయకులు కృషి చేస్తారా ?

తెలంగాణ రాష్ట్రంలో మేము బహుజనులం మమ్మల్ని మేమే పాలించుకుంటామని నినాదాలతో ఇప్పటివరకు బహుజన నాయకులు స్టేజీలపై మాట్లాడడమే కాకుండా సోషల్ మద్యమాల్లో సైతం తమ ప్రచారాన్ని నిర్వహించుకున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న ప్రధాన పార్టీలన్నీ అగ్రవర్ణాల నాయకుల నాయకత్వంలోనే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో బిఎల్ఎఫ్ బహుజన లెఫ్ట్ ఫ్రంట్ అనే పార్టీ తమ పార్టీ నుండి బహుజన్ల కి టికెట్ ఇచ్చి బరిలో దింపింది. బిఎల్ఎఫ్ ప్రకటించిన మొదటి లిస్టులో పూర్తిగా బహుజనులే ఉన్నారు. అందులో ఎక్కువగా దళిత వర్గానికి చెందినవారు ఉండడం విశేషం. ప్రధాన పార్టీల్లో భహుజనులు జెండాలు మోసేవారిగా ఉన్నారు. ఈ మధ్య టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన దళిత బంధు, బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం కేవలం అందులో తిరిగే వారికి మాత్రమే ఇచ్చారని, పేద వారికి ఎందుకు ఇవ్వలేదని బహుజన ప్రజలు రోడ్లపైకి వచ్చి మంత్రులను, ఎమ్మెల్యేలను అడ్డుకుంటున్న సంఘటనలు జరుగుతున్నాయి.

బహుజనులు ఏకతాటి పైకి వచ్చేరా ?

రాష్ట్రంలో ఇప్పటివరకు కేవలం బిఎల్ఎఫ్ మాత్రమే బహుజనులకు సీట్లన్నీ కేటాయించి ముందంజలో ఉంది, ఇప్పటివరకు మన బహుజన నాయకులు ఏ పార్టీ అయితే బహుజనులకు ఎక్కువగా సీట్లు ఇస్తుందో ఆ పార్టీకి సపోర్ట్ చేస్తామని పేర్కొంటూ వచ్చారు. ఈ పార్టీ బహుజనులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి బహుజన సారథ్యంలోనే కొనసాగుతుంది. పార్టీలకతీతంగా వచ్చి బహుజన రాజ్యం స్థాపించడానికి ఈ పార్టీకి సహకరిస్తారా అని వీరిని ఎప్పటికైనా చీల్చి తమ వైపు దింపుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న అగ్రవర్ణాల నాయకులకు బహుజన నాయకులు అమ్ముడుపోతారా వేసి చూడవలసిందే.

- కుమారస్వామి, సీనియర్ జర్నలిస్ట్ కామారెడ్డి,

ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.. నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను అధికారులు నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్9(వాయిస్ టుడే): భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,లి భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.

నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు , ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు

ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాకు సంబంధించి సి విజల్ లాగిన్ యాక్టివ్ కాలేదని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి పోర్టల్ లో పెండింగ్ ఫారంలు కనపడటం లేదని, వీటిని పరిష్కరించాలని కోరారు.

ఈ వీడియో సమావేశంలో డి.సి.పి. వైభవ్ గైక్వాడ్, రెవెన్యూ డివిజన్ అధికారులు మధుమోహన్, హనుమా నాయక్, ఏ.సి.పి. ఎడ్ల మహేష్, పోలీస్ అధికారులు, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, సి విభాగం సూపరిండెంట్ ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్‌గా బోనగిరి శ్రీనివాస్

కరీంనగర్ అక్టోబర్ 09(వాయిస్ టుడే)కరీంనగర్ నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా బోనగిరి శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మొదటగా పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి గంగుల కమలాకర్ స్వాగతం పలుకుతూ, సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలందించాలని కోరారు. అనంతరం నగరంలోని 33వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ సునీల్ రావును మర్యాద పూర్వకంగా కలిసారు. పూల మొక్క అందించి శు భాకాంక్షలు తెలుపగా, మేయర్ సునీల్ రావు కమిషనర్ కు స్వాగతం పలికారు. అలాగే జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో కలెక్టర్ బి.గోపిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజావాణికి 303 ఫిర్యాదులు: జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

కరీంనగర్ అక్టోబర్ 09(వాయిస్ టుడే)జిల్లాలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 303 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన వారి నుంచి 303 ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 303 అర్జీలను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 43, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 19, తహసీల్దార్ కొత్తపల్లి కార్యాలయానికి 13, తహసీల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 13, తహౌసేల్దార్ శంకరపట్నం కార్యాలయానికి 11 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 204 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, డీఆర్డీ పవన్ కుమార్, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సొంత భూమిలోకి వచ్చి కడీలు ఇరగ్గొట్టి.... దౌర్జన్యానికి దిగుతున్న సర్పంచ్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

రైతు బాధితుడు గుండెబోయిన నరసింహులు

సర్పంచ్ దౌర్జన్యం ఆపీ నా భూమి నాకు ఇప్పించండి... లేకుంటే ఆత్మహత్యే శరణ్యం

ప్రజావాణి గ్రీవెన్స్ సెల్లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బాధితుడు నరసింహులు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఈయన ఒక సర్పంచా.. లేక వీధి రౌడీనా అని ప్రజలు ముక్కున వెలుసుకుంటున్నారు. బీద రైతు భూమిలోకి వెళ్లి మీ భూమిలో ఆసుపత్రి కడతాం 20 గుంటల భూమి ఇవ్వాలని రైతును బెదిరిస్తూ, ఒక్క ఎకరం ఉన్న ఆ బక్క రైతు భూమి చుట్టూ నాటుకున్న కడీలను విరగగొట్టి, రైతు కుటుంబం పై దాడి చేసిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ములకలపల్లిలో చోటుచేసుకుంది. తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో సర్వే నెంబరు. 33 లో గుండెబోయిన నరసింహులు కు ఉన్న ఎకరం భూమిలో సాగు చేస్తున్నాడు. ఇటీవల బతుకు తెరువు కోసం బొమ్మలరామారం మండలం పెద్ద పర్వతాపురం పోయి అక్కడ పాలేరుగా పనిచేస్తున్నాడు. ఇదే అదునుగా భావించిన ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, అతని పాలివాళ్లు,వ్యవసాయదారుడు గుండెబోయిన నరసింహులు నాటుకున్న కడీలు తొలగించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని, బాదితుడు గుండేబోయిన నర్సింహులు తెలిపారు. ఇదేమిటని అడిగితే సంబంధిత ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప అను వ్యక్తి వ్యవసాయ కుటుంబీకుడు బాధితుడైన గుండెబోయిన నర్సింహులు అతని కుటుంబీకులపై దాడి చేస్తూ అతని నోటికి వచ్చిన మాటలు తిడుతూ, దుర్భాషలాడుతూ నెట్టి వేస్తున్నాడని నర్సింహులు ఆరోపిస్తున్నారు. తమకు ఇద్దరు ఆడపిల్లలని ఒక కుమారుడని వారు పెళ్లిళ్లకు ఉన్నారని, తాను ఎలా వారి పెళ్లిళ్లు చేయాలని బాధితుడు వాపోయారు. ఇకనైనా అధికారులు తమ ల్యాండ్ ను తమకు ఇప్పించి ఈ బీద కుటుంబాన్ని ఆదుకోవాలని లేకుంటే తమకు ఆత్మహత్యే శరణ్యమని, బాధితులు ప్రాధేయపడుతున్నారు. ఈ విషయంపై సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి గ్రీవెన్స్ సెల్లో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై రెవెన్యూ పోలీస్ అధికారులు చొరవ తీసుకొని,సంబంధిత సర్పంచ్ పై చట్టరీత్య చర్యలు తీసుకుని,బాధితునికి తగు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప "వాయిస్ టూడే ప్రతినిధితో "మాట్లాడుతూ ఆసుపత్రి కోసం స్థలాన్ని విరాళంగా ఇస్తామని, ఆసుపత్రి పై వారి అమ్మానాన్నల పేరు పెట్టాలని చెప్పడంతో అందుకు గ్రామ ప్రజలు అంగీకరించారని, ప్రస్తుతం రైతు బుకాయిస్తున్నాడని ఆయన అన్నారు. రైతు కోరుకుంటేనే ఆసుపత్రి నిర్మిస్తామని లేకుంటే వేరే ప్రాంతంలో నిర్మిస్తామని ఆయన వివరించారు.

కొసమెరుపు:- కాగా ఈ సర్పంచ్ అధికార పార్టీ చెందినవారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

ములకలపల్లి సర్పంచ్‌ను మందలింపు

- ఆలేర్ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ములకలపల్లి గ్రామంలో రైతును ఇబ్బంది పెడుతూ, రైతు చుట్టూ వేసిన కడీలను తొలగిస్తూ, వ్యవసాయదారుడుపై అతని కుటుంబీకులపై దాడి చేస్తున్న ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప వీడియోలను (భువనగిరి వాయిస్ టుడే ప్రతినిధి వైరల్ చేయడంతో) అందుకు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి స్పందించారు. ఈ విషయంపై ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్పను మందలించారు. రైతు అనుమతి ఉంటేనే అతను స్వయంగా భూమి ఇస్తేనే తీసుకోవాలని అతని భూమి పై దౌర్జన్యం చేయడం తగదని, ఎవరికైనా భూమి తక్కువ,ఎక్కువ ఉంటే కొలతలు వేసుకొని చూసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంపై సర్పంచ్ జోక్యం చేసుకోవద్దని జిల్లా కోపరేటివ్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గట్టిగా మందలించినట్లు వినికిడి.

మంత్రి గంగులను కలిసిన మేయర్

కరీంనగర్ అక్టోబర్ 09(వాయిస్ టుడే)2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రకటన వెలువడిన నేపథ్యంలో సోమవారం కరీంనగర్‌లోని మీసేవ కార్యాలయంలో మంత్రి గంగుల కమలాకర్ ను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి, స్వీట్ తినిపిస్తూ నాలుగో సారి భారీ మెజార్టీతో గెలిచి ఉన్నతమైన మంత్రి పదవిని పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ పొన్నం అనిల్ గౌడ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పోరేటర్ జంగిలి సాగర్, బీఆర్ఎస్ నాయకులు సంపత్ రావు, సూరి తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్‌గా పాల రామారావు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్9(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పాల రామారావును పెద్దపల్లి జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ గా నియామకం చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ రఘునందన్ రావు నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన పాల రామారావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కి రుణపడి ఉంటాను అన్నారు,రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాల రామారావు పేర్కొన్నారు,పాల రామారావు నియామకం పట్ల మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు..

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

ప్రభుత్వ నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సంఘాల మహా ర్యాలీ

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో, 09 అక్టోబర్ 23: నిర్మల్ జిల్లా కేంద్రం దిమ్మదుర్తి గ్రామం లో గత 15 సెప్టెంబర్ 23 రోజున కొందరు దుండగులు అంబేద్కర్ విగ్రహాన్ని దోషం చేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని జరిగిన అవమానాన్ని ప్రభుత్వపరంగా పట్టించుకోని సందర్భంలో అంబేద్కర్ సంఘ నాయకులు కార్యకర్తలు మహా ర్యాలీ నిర్వహించారు. ఈ మహా ర్యాలీ నిర్మల్ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం నుండి ఎస్పీ కార్యాలయం కొరకు వచ్చి జిల్లా ఎస్పీ సిహెచ్ ప్రవీణ్ కుమార్ చేతుల మీద వినతి పత్రాన్ని అందజేశారు. మరియు ఇక్కడి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి చేతుల మీద వినతి పత్రాన్ని అందజేశారు అందరూ స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్‌గా ఎన్నికైన సందర్భంగా ఘన సన్మానం

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్9(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పాల రామారావును నూతనంగా రైతుబంధు సమితి పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ గా ఎన్నికైన సందర్భంగా పాల రామారావు కు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణరావుపల్లి సర్పంచ్ మోల్గూరి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ జిల్లా రైతు సమితి జిల్లా కోఆర్డినేటర్ నియమించిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గ జిల్లా రైతుల క్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీకి కృషి చేయాలని నారాయణ రావు పల్లి సర్పంచ్ మోలుగురి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్, కోరారు..

బోధన్ నుండి కరీంనగర్ నూతన రైల్వే సదుపాయాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్ర మంత్రి, బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

బోధన్: బోధన్ టౌన్ రాకాసిపేట్ దక్షిణ మధ్య రైల్వే కేంద్ర మంత్రి బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వర్చువల్ పరిసర ప్రాంత ప్రజల కోరికైనా బోధన్ నుండి కరీంనగర్ నూతన రైల్వే సదుపాయాన్ని బోధన్ బోధన్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తుమ్మ పద్మ శరత్ రెడ్డి, వేదికపై రైలు జెండా ఊపుతూ అలాగే రైలు ప్రజలకు అందుబాటులో తీసుకొనిరావడానికి రైల్వే మంత్రితో మాట్లాడి ప్రజలకు అందుబాటులో తీసుకొని వచ్చిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కృషి చేశారు. ఫలితంగా బోధన్ నుండి కరీంనగర్ నూతన రైల్వే పచ్చ జెండా ఊపి ప్రారంభించిన బోధన్ మున్సిపల్ చైర్మన్ తుమ్మ పద్మ శరత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (MPR) గారు, వడ్డీ మోహన్ రెడ్డి , అడ్లురి శ్రీనివాస్ ,రైల్వే అధికారులు రైల్వే డి ఎం ఈ అహ్మద్, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి గారు, జడ్పీటీసీ సంతోష్, వారి వెంట జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, వివిధ మండలాల అధ్యక్షులు కొలిపాక బాలారాజు, మనోహర్, గోపికృష్ణ,ప్రవీణ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనక్షేత్రం
హైదరాబాద్
మంగళవారం, 10 అక్టోబరు, 2023

సొంతింటి కళ గృహలక్ష్మి
-మేయర్ సునీల్ రావు

కరీంనగర్ అక్టోబర్ 09(వాయిస్ టుడే)నిరుపేదల సొంతింటి కళను నిజం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. సోమవారం నగరంలోని 11,33వ డివిజన్ లలో మేయర్ సునీల్ రావు పర్యటించారు. నూతన కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, కార్పోరేటర్ ఆకుల నర్మద నర్సయ్య లతో కలిసి 11వ డివిజన్ న్యూ శ్రీనగర్ కాలనీలో లబ్ధిదారులకు అందజేశారు. మేయర్ సునీల్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న 33వ డివిజన్ భగత్ నగర్ పెద్దమ్మ దేవాలయం, అయ్యప్ప దేవాలయం ప్రాంతాల్లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే 3 లక్షల రూపాయల గ్రాంట్ మంజూరు పత్రాలను ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారులకు అందజేశారు. నగర వ్యాప్తంగా మొత్తం 1839 మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేయగా మొదటి దశగా మొత్తం విలీన గ్రామాల డివిజన్స్ కలుపుకొని 60 డివిజన్ లలో 1569 మందికి గృహలక్ష్మి మంజురు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ..కరీంనగర్ నగరపాలక సంస్థలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా ప్రారంభం చేసి 22,25వ డివిజన్ లలో లబ్ధిదారులకు పత్రాలు అందించడం జరిగిందన్నారు. మొదటి విడుతలో 1569 మందికి మంజూరు చేయగా రెండో విడుతలో మిగిలిన వారికి అందజేస్తామని తెలిపారు. గృహలక్ష్మి పథకం అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నిరంతర ప్రక్రియ అన్నారు. 1569 గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు, నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బేగం పేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషదాయకం
:- టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజపేట మండలం బేగంపేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోచేరిన గోనే అంజమ్మ, బాలయ్య, పెద్ద బిక్షపతి, కిష్టయ్య, కొమురయ్య, శివలింగం, నంగి కృష్ణ, జోగు కరుణాకర్, బైర ఐలయ్య, చిమ్మసిద్దులు, బోడపట్ల యాదగిరి, కనకయ్య, నంగి కరుణాకర్, గోన యాదగిరి, గూడ స్వామి, గోనెసత్తయ్య, సిద్ధులు, పోచయ్య, బైరశ్రీను, చంద్రయ్య, మహేందర్, గోనే శ్రీను, అశోక్,అనిల్, బీరప్ప, కనకయ్య,కొమురయ్య, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

కొత్తపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి
అఖిలపక్ష నాయకులు
గ్రామస్తులకు మద్దతు తెలియజేసిన బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్

గంభీరావుపేట అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం లో మహాధర్నా కార్యక్రమాన్ని సోమవారం రోజు కొత్తపల్లిలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ మహాధర్నా శిబిరానికి చేరుకొని మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకార్తి శ్రీనివాస్, కృష్ణ కాంత్ యాదవ్,పెద్దూరి పరుశురాములు గౌడ్, మేడ భాస్కర్, శ్రవణ్ యాదవ్ దమ్మ శ్రీనివాస్ బట్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హస్తకళ నైపుణ్యం పై సర్టిఫికెట్ కోర్స్

గంభీరావుపేట అక్టోబర్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి) : సోమవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హస్తకళ నైపుణ్యం పై ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన హస్తకళ నైపుణ్యం సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి వాణి సౌజన్యంతో మరియు శ్వేత, జ్యోతి సహకారంతో కళాశాలలోని బాలికల అందరికీ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించబడినది.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ కోర్స్ బాలికలకు.. ఎంతోఉపయోగపడుతుందని ఎవరి కాళ్లపై వారు నిలబడి ఆదాయాన్ని భరోసాను పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు,ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ శ్రీవల్లి,సీనియర్ అధ్యాపకులు పి కృష్ణమూర్తి గారు ఎన్ఎస్ఎస్ పి.ఓ. ధర్మపురి,జువాలజీ అధ్యాపకులు కె.వి బిక్షమయ్య తదితర అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేయు కాంటీజేన్స్ వర్కర్లను పరిమినెంట్ చేయాలి

సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం, కనీస వేతనం 26000/-ఇవ్వాలి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (వాయిస్ టుడే): ఇందిరా పార్క్ దర్నాచౌక్ లో తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంటీజేన్స్ వర్కర్స్ యూనియన్, రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో దర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంకు సబ్బని అయాలక్ష్మి నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంటీజేన్స్ వర్కర్స్ యూనియన్, అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కు బిఎల్ టీయూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు ముఖ్య అతిథి హాజరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల్లో పనిచేయు, కాంటీ జేన్స్ వర్కర్లు, అటెండర్స్, స్వీపర్స్,నైట్ వాచ్ మెన్స్, తదితరులు డిమాండ్లను తక్షణమే పరిష్కారం పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు, తెలంగాణ రాష్ట్రములోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ల్లో 30, 40, సంవత్సరాల నుండి కాంటీజేన్స్ వర్కర్స్, మరియు ఇతర కార్మికులు పనిచేస్తున్నారు, వారిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మరియు తెలంగాణ ప్రభుత్వం నేటికి వారిని ప్రభుత్వం గుర్తింపు ఇవ్వలేదు, వారిని పరిమినెంట్ చేయలేదు, వారికి కనీస వేతనం కూడా లేదు, కేవలం 2000/-నెల జీతం, దేశంలో తెలంగాణ లో అతితక్కువగా జీతం తీసుకుని పనిచేస్తున్న వారు ఉన్నారు. అంటే, ఈ కార్మికులు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం ఆదికారంలోకి వచ్చే ముందు కాంట్రాక్టు కార్మికులను కాంటీ జేన్స్ కార్మికుల ను పరిమినెంట్ చేస్తామని చెప్పారు కానీ నేటికీ చేయలేదు, కనీసం జీవితం 2000, కంటే పెంచ లేదు, కనీస వేతనం 26000/-పెంచి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇప్పటికీ వరకు పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన వారికి, మరియు చేయ బోయె వారికి,10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఖాలీగా ఉన్న పోస్ట్ లను బర్తిచేయాలని, పెండింగ్‌లో ఉన్న 3 సంవత్సరాల జీతాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు, సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం, కనీస వేతనం 26,000, జీతం ఇచ్చి వీరిని ప్రభుత్వ పరిమినెంట్ చేయలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, రిటైడ్ ప్రిన్సిపాల్ సత్య సాగర్, రిటైడ్ లెక్చరర్‌గ, కే,శ్యామ్ రావు, బిడీ యస్,ఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు, వడ్ల సాయికృష్ణ, బహుజన ఉద్యమ నాయకులు, యాదగిరి, బిఎల్ ఎఫ్, రాష్ట్ర నాయకులు, మరోజు, సునీల్, తెలంగాణ ప్రభుత్వ జూనియర్ ఉత్వ కళాశాల కాంటీజేన్స్ వర్కర్స్ యూనియన్, కామారెడ్డి జిల్లా భాస్కర్, రవి, రాజామణి నిజామాబాద్, జిల్లా నాయకులు, యం,రవి, యం, నీల,నిజాముద్దీన్, కోటగిరి, రవి, సిద్దిపేట జిల్లా నర్సిములు, సిరిసిల్ల జిల్లా నాయకురాలు, సంగీత, నల్లగొండ జిల్లా నాయకులు, లాకాన్, లక్షన్, మహబూబ్ జయమ్మ, సురేందర్, నాగర్ కర్నూల్, అంజవ్వ,పద్మ, ఆంజనేయులు, జముల అప్ప మరియు 13 జిల్లాల్లో ఉన్న కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేయాలి
యాదాద్రి భువనగిరి జిల్లా ఖీకలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం నాడు సెక్టార్ ఆఫీసర్లకు ఎన్నికల నిర్వహణ, విధి విధానాలు,ఆదర్శ ప్రవర్తనా నియమావళి, పోలింగ్ స్టేషన్ల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రభుత్వ కార్యాలయాలలో,పబ్లిక్ ప్లేసులలో, కూడళ్ల వద్ద, ప్రయివేటు ఆస్తులలో వాల్ పెయింట్స్,ఫ్లెక్సీలు,ప్రచార సామాగ్రి తొలగింపు,ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను ఎన్నికల ప్రచారానికి వాడకుండా చూడడం, వెబ్సైట్లలో ఫోటోలు తొలగించడం, అక్రమ మద్యం నిల్వలు,రవాణాపై నిఘా,క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, వల్నరబుల్ మ్యాపింగ్,ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ వంద శాతం అమలయ్యేలా చూడడం, పోలింగ్ రోజున చేయవలసిన పనులు, ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు వెంట తేవలసిన 12 రకాల గుర్తింపు కార్డులపై ప్రచారం, పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు, పోలింగ్ స్టేషన్ లోపల, పోలింగ్ స్టేషన్ బయట చేపట్ట వలసిన నిబంధనలు, పోలింగ్ రోజున పోలింగు 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ చేయు విధానం, పోలింగ్ ఎజెంట్లు ఉండేలా చూడడం, ప్రభుత్వ అతిథి గృహాలను ఆధీనంలోనికి తీసుకోవడం, రాజకీయ పార్టీలు, అభ్యర్థుల వాహనాలు, పచార సామాగిపై అనుమతులు, పోలింగ్ రోజున వాహనాల అనుమతి, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు వేసే విధానంపై స్వీప్ ప్రచార కార్యక్రమాలు, నిబంధనల ప్రకారం ఓటింగ్ కంపార్ట్మెంట్స్ ఏర్పాటు, ప్రచార కార్యక్రమాలపై పరిశీలన, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను మానిటరింగ్ చేయడం తదితర ఎన్నికల ప్రక్రియపై అవగాహన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారంరోజు ఎన్నికల షెడ్యూలు విడుదల అయినందున ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వంద శాతం ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించి ఎన్నికల నిర్వహణను సజావుగా నిర్వహించాలని, ఎన్నికల విధి విధానాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, అడిషనల్ డిసిపి రవి కుమార్, ఎసిపిలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, వివిధ విభాగాల నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ.. నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను అధికారులు నిర్వహించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను అధికారులు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం నాడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ఆయన జిల్లా కలెక్టర్లు,పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో, పబ్లిక్ ప్లేసులలో, ప్రైవేట్ ప్రాపర్టీస్ లలో రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, ఫోటోలు, వాల్ రైటింగ్స్, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని ఆయన సూచించారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ వివిధ సమయం లోపు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుంది
జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం నాడు ఆయన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున ఎన్నికల నిబంధనలు అమలులోనికి వచ్చాయని, నవంబరు 3 వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని, నవంబరు 30 న పోలింగ్, డిసెంబరు 3 న కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 17 మండలాలలో 12 మండలాలు జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించినవని, వీటిలో ఇవిఎం యంత్రాలతో పాటు అన్ని పనులను నిర్వహించడం జరుగుతుందని, మిగిలిన 5 మండలాలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బంది నియామకం మన జిల్లా యంత్రాంగమే నిర్వహిస్తుందని, ఇవిఎం యంత్రాలు, ర్యాండమైజేషన్ మాత్రము సంబంధిత జిల్లాల హెడ్ క్వార్టర్స్ వారు నిర్వహిస్తారని తెలిపారు. 17 మండలాలలకు సంబంధించి ఎన్ఫోర్స్మెంట్, ఎన్నికల కోడ్ ను మన జిల్లా యంత్రాంగమే పర్యవేక్షిస్తుందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ MCC టీములకు సంబంధించి ఎన్నికల శిక్షణ ఇచ్చామని, కోడ్ అమలులోనికి వచ్చిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్, టీములను క్షేత్రస్థాయికి పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరేటులో 1950 నెంబరు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులను స్వీకరిస్తామని, వంద నిమిషాలలో ఫిర్యాదును పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ ను ఎవరైనా డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఓటరు నమోదు సంబంధించి నామినేషన్ ఆఖరు రోజు వరకు కూడా దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. రెండవ సవరణ జాబితా ద్వారా 5407 దరఖాస్తులను సంబంధించి వివిధ కారణములతో తొలగించడం జరిగిందని, ఇందుకు సంబంధించి ప్రతి ఒక్క దరఖాస్తును పర్సనల్ గా పరిశీలించడం జరిగిందని తెలిపారు. స్టాటిస్టికల్ సర్వైవల్ టీములు నియోజక వర్గానికి 3 చొప్పున చెక్ పోస్టుల వద్ద 24 గంటల నిఘా నిర్వహియని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతను వివిధ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మీడియా సిబ్బంది కూడా తమ ఓటును ఓటరు హెల్ప్ లైన్ ద్వారా చెక్ చేసుకోవాలని, లేని వారు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల ననుసరించి గత 2018 ఎన్నికలలో 53 కేసులు నమోదు చేయడం, 53 లక్షల 29 వేల రూపాయలు పట్టుకోవడం జరిగిందని, 236 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, 17 ఆయుధాలను సరెండర్ చేసుకోవడం జరిగిందని, 2019 ఎన్నికలలో 39 కేసులు నమోదు కావడం జరిగిందని, 12 లక్షల 50 వేల 400 రూపాయలు పట్టుకోవడం జరిగిందని తెలిపారు బెల్ట్ షాప్లు ఉండకుండా, అక్రమ మద్యం రవాణా జరుగకుండా నిఘా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఓటరు ఎపిక్ కార్డులు పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తామని, సోషల్ మీడియాపై పర్యవేక్షణ ఉంటుందని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసీవింగ్ కేంద్రాలు, కౌంటిక్ కేంద్రాలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వైభవంగా కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభోత్సవం

రైతు ఆదాయం పెరగం దె దేశ అభివృద్ధి జరగదు

పి సుగుణాకర్ రావు కన్వీనర్ కిసాన్ గ్రామీణ మేల,

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 09(వాయిస్ టుడే): కరీంనగర్ లోని పద్మనాయక కల్యాణ మండపం ఆవరణలో కిసాన్ గ్రామీణ మేళా 2023. వేలాది మంది రైతులు రైతుల సమక్షంలో మేళా కన్వీనర్ పి సుగుణాకర్ రావు, ప్రధానమంత్రి ఎం ఎస్ పి కమిటీ సభ్యులు రైతు నాయకులు పాషా పటేల్, బినోద్ ఆనంద్, కరీంనగర్ డైరి ఛైర్మెన్ రాజేశ్వర్ రావు ప్రారంభించారు. మేళాలో ఏర్పాటుచేసిన 100కు పైగా స్టాళ్లను సందర్శించారు. మేళాలో అధునాతన యంత్రాలు, వినూత్న ఆవిష్కరణలు మరియు వివిధ కంపెనీల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు స్వగతోపన్యసం చేస్తూ గతంలో ప్రభుత్వాలు రైతులకు కొత్త విషయాలను తెలుపుటకై వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహించే వారిని ప్రభుత్వాలు విస్మరించిన కిసాన్ జాగరణ్ పేరా గత సంవత్సరం నుండి కిసాన్ గ్రామీణ మేల నిర్వహిస్తున్నానని ఈ మేళాలో అనేక కొత్త విషయాల పైన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని యంత్రాలు, వస్తువులు తక్కువ ధరలకు అమ్మకాలు చేస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. సమాజంలోని ఇతర వర్గాల ప్రజలతో పోలిస్తే రైతు ఆర్థిక సామాజిక స్థితి బాగాలేదని రైతు ఆర్థికంగా బాగుపడందే సమగ్ర దేశాభివృద్ధి జరగదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎం ఎస్ పి కమిటీ సభ్యులు రైతు నాయకులు పాషా పటేల్ మాట్లాడుతూ మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యావరణ సమతుల్యం దెబ్బతిందని లిబియా దేశంలో ఒకేరోజు 50 సంవత్సరాలలో కురిసేంత వర్షం కురియటం మూలంగా బాగా దెబ్బతిందని అలాగే మన దేశంలో కూడా కొన్ని రోజులు అతివృష్టి మరికొన్ని రోజులు అనావృష్టి కారణంగా పంటలపై ప్రభావం పడుతుందని రాబోయే 50 సంవత్సరాల తదుపరి ఉష్ణోగ్రత పెరగడం మూలంగా పంటలు పండే అవకాశం లేదని దీనివల్ల మానవ మనుగడకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణకై విస్తృతంగా చెట్లు నాటడమే దీనికి పరిష్కారమని సూచించారు. ప్రధానమంత్రి ఎం ఎస్ పి సభ్యులు బినోద్ ఆనంద్ మాట్లాడుతూ రైతులు ఉచితాల గురించి ఆలోచించకుండా వాళ్లే ఇతరులకు సహాయం చేసే స్థితికి ఎదగాలని అప్పుడే దేశ ఆర్థికంగా ముందుకు పోతుందని తెలిపారు, ఈ మేళా నిర్వహణ వల్ల కరీంనగర్ జిల్లా రైతులకు ఎంతో లాభం జరుగుతుందని ప్రభుత్వాలు చేసే కార్యక్రమాలని సుగుణాకర్ రావు చేయడం ఆనందదాయకమని తెలిపారు. కె వి కె శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు కేవలం పంట పండించడం వరకే పరిమితం కాకుండా కూరగాయలు, పండ్లు, పాడి తదుపరి వ్యవసాయ అనుబంధ రంగాలలో కూడా పనిచేయాలని సూచించారు. లక్ష్మీ నారాయణ అనే శాస్త్రవేత్త మాట్లాడుతూ పత్తి పంటపై గులాబీ రంగు పురుగు నివారణకు రైతులు చేయవలసిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు సత్యనారాయణ రెడ్డి, ఎఫ్ పి ఓ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు ఓదేలు, శంకర్, మల్లేష్ యాదవ్, మహేందర్ రెడ్డి, మారుతి, సునీల్ పాల్గొన్నారు

విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన చీఫ్ విప్

త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తానని హామీ

నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ (వాయిస్ టుడే): గత 34 రోజుల నుండి పి హెచ్ డి లో ఎకడమిక్ ఇయర్లో కొన్ని అవకతవకలు జరిగాయని ఎకాడమీ క్లియర్ కోల్పోతున్నాం అనేటువంటి ఆవేదనతో విద్యార్థులు దీక్షలు చేపట్టడం జరిగిందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గత 30 సంవత్సరాల నుండి అనుబంధం ఉన్నటువంటి వ్యక్తిగా వారి లో కుటుంబ సభ్యుడిగా వారి సమస్యలపై వెంటనే స్పందించి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దాని ఫలితంగా నగరానికి మంత్రి వచ్చినప్పుడు వేలాది కోట్ల రూపాయల వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.

అలాగే విద్యార్థుల సమస్యల పైన మాట్లాడి వెనువెంటనే స్పందించి, విద్యార్థి ప్రతినిధులతో మాట్లాడి త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యార్థుల కోరిక మేరకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి, వాకాటి కరుణ తో మాట్లాడతానని అన్నారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందించి తెచ్చేటువంటి మంత్రి కేటీఆర్ విద్యార్థుల సమస్యలను కూడా వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. విద్యార్థులకు విలువలతో కూడినటువంటి విశ్వవిద్యాలయాలు కూడా అభివృద్ధి పథంలో సాగాలనటువంటి ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకుంటుందని అన్నారు. కేటీఆర్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని, హామీ త్వరలోనే నెరవేస్తామని అన్నారు. దీక్ష చేస్తున్నటువంటి వారిని నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. విద్యార్థుల సమస్యలు గానీ ఏ సమస్యలైనా కూడా పరిష్కారం చేసే దిశగా అందరూ ప్రయత్నం చేయాలని,ఈ ఎన్నికల సమయం కాబట్టి రాజకీయాలు చేయొద్దని అన్నారు. అనంతరం విద్యార్థులకు నిమ్మరసం తాగించి వారి దీక్షని విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు కూరపాటి వెంకట నారాయణ, సదానందం, రవీందర్, సంగాని మల్లేశం, ఇప్తారి, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, వీరస్వామి, తిరుపతి యాదవ్, వీరేందర్, బొట్ల మనోహర్, రాజు నాయక్, రాంబాబు, రాజేష్, శంకర్, నాగరాజు,విజయ్ కన్నా, రాకేష్, కృష్ణ, పాషా, అంబాల కిరణ్, మేడ రంజిత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట(వాయిస్ టుడే): NGOs కాలనీ డెవలప్మెంట్ కమిటీ హాల్ భవనానికి 15 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగినది. కావున ఈరోజు NGOs కాలనీ డెవలప్మెంట్ కమిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమాని NGOs కాలనీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల గారు ముగ్గు పోసి కోబరి కాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ NGOs కాలనీ డెవలప్మెంట్ కమిటీ హాల్ భవన నిర్మాణానికి 15 లక్షలు కేటాయించినందుకు శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి NGOs కాలనీ డెవలప్మెంట్ కమిటీ అందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. NGOs కాలనీ డెవలప్మెంట్ కమిటీ హాల్ భవనం అన్ని విధాలా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో NGOs కాలనీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కూరపాటి క్రిస్టోఫర్ కుందూరు వెంకట్ రెడ్డి ,దొడ్డ రమేష్ , మిదిదొడ్డి బాబురావు,గోపాల నరేందర్,మోగిలిచెర్ల సాంబయ్య ,పడల పుర్షోతం, గుటోజు కృష్ణమూర్తి, తిరునాహరి రమణ,మొహమ్మద్ యాకూబ్ పాషా, కపారబోయిన వెంకటేష్, బోడ బలరాం,బిట్ల మని, కుసుంభ లింగమూర్తి,కొల్లాపురం రాజేష్, ఎండీ.అఫ్జల్ పాషా, దెంచనదుల సతీష్, నాతి సరళ, మొగిలిచెర్ల లక్ష్మి,ఎండీ.రహిం ఉన్నిస బేగం, దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్‌కు సెలెక్ట్ఐన నర్సంపేట విద్యార్థులు

నర్సంపేట(వాయిస్ టుడే): JNS ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19 బాయ్స్ గర్ల్స్ సెలక్షన్స్ లో నర్సంపేట మినీ స్టేడియానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది ఏ సాయి చరణ్ 60kg గోల్డ్ గ్రీకు రోమన్ ఎన్.వంశీ- 61kg గోల్డ్ ఫ్రీ స్టైల్ ,వీరిని మినీ స్టేడియం రెజ్లింగ్ కోచ్ మహేష్ అభినందించాడు.

పేదల పెన్నిధి సీఎం కేసీఆర్

ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ (వాయిస్ టుడే): పేదల పెన్నిధి సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. లష్కర్ బజార్ లోని బీసీ స్టడీ సర్కిల్ నందు బీసీ, మైనార్టీ బంధు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బీసీ బంధు 250 మంది లబ్ధిదారులకు, 80 మంది మైనారిటీ బంధు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ సర్కార్ పేదల పక్షపాతి అని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఏనాడు పేద ప్రజల గురించి ఆలోచించిన పాపాన పోలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాతే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పింఛన్ల కోసం ప్రజలు ఇక్కట్లు పడేవారని, కానీ పదేండ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో అర్హులకు నేరుగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో 200 ఉన్న పెన్షన్ నేడు తెలంగాణ రాష్ట్రంలో 2000 పెంచుకోవడం జరిగిందని అన్నారు. దివ్యాంగులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు పెన్షన్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రాల్లోనూ 2000 పింఛన్ లేదని అన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, అంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని తెలిపారు. తెలంగాణలో ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరోవైపు కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. వ్యవసాయ రంగంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో కాలేశ్వరం పాలమూరు రంగారెడ్డి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, వ్యవసాయ అధికారుల నియామకం ఇలా అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. తెలంగాణలో వెయ్యికి పైగా సంక్షేమ కార్యక్రమాల అమలవుతున్నారని అన్నారు. తెలంగాణ వచ్చాకే ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి జరిగింది అని అన్నారు. వేల కోట్ల నిధులతో 9 ఏండ్ల కాలంలో నగర వ్యాప్తంగా సిసి రోడ్లు డ్రైన్లు, అనేక మౌలిక వసతుల కల్పన కృషి చేయడం జరిగిందని తెలిపారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి తోడుగా ఉండడం జరిగిందని వివరించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో మైనార్టీ ఈ డి శ్రీనివాస్, బి సి ఈ డి రాంరెడ్డి, లబ్ధిదారులు, కార్పొరేటర్లు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

ఇందుర్తిలో పోటాపోటీగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

9మంది డైరెక్టర్ల ఎన్నికతో విజయవంతంగా ముగిసిన ఎన్నికలు...

3గ్రామాల నుండి 19మంది అభ్యర్థులు పోటీలో...

చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి మచ్చ పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు సోమవారం విజయవంతంగా ముగిసాయి.ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 140సభ్యులు ఉండగా ఈ ఎన్నికల్లో 9డైరెక్టర్ స్థానాలకు 19మంది పోటీలో నిలిచారు. ఇందుర్తి, గాగిరెడ్డిపల్లె,గునుకులపల్లె గ్రామాల నుండి 19మంది పోటీలో నిలవడంతో ఎన్నికలు రసవత్తరంగసాగాయి.ఒక డైరెక్టర్ స్థానానికి ఇద్దరు సమాన ఓట్లు సాధించగా డ్రా పద్ధతిలో ఒకరిని ఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా కూన వెంకటేశం,బొల్లి రాజయ్య,కన్నం కనకయ్య,గట్టు శ్రీనివాస్,కూన సంపత్ కుమార్,బరిగేల లక్ష్మణ్, గట్టు బాబు,కూన ముత్తయ్య,కూన బాలయ్యలు డైరెక్టర్గా గెలుపొందినట్లు ఎన్నికల ఆఫీసర్ కర్ణన్ కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చిగురుమామిడి ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. మంగళవారం అధ్యక్షున్ని ఎన్నుకోవడానికి గెలుపొందిన డైరెక్టర్లకు నోటీసులు అందజేశారు.ఎన్నికల ఫలితాల కోసం ఇరు వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున సంఘం భవన వద్దకు చేరుకున్నారు.గెలుపొందిన డైరెక్టర్లను వారి వారి మద్దతుదారులు శాలువాలు కప్పి బానసంచ పేల్చి స్వీట్లు పంపించేశారు. గెలుపొందిన డైరెక్టర్లకు సంఘం మాజీ అధ్యక్షులు కునసుల మహేందర్భుభాకాంక్షలు తెలిపారు. అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి ఐక్యతతో కృషి చేయాలని కోరారు.

ఏబీవీపీ నూతన నగర కార్యవర్గం ఎన్నిక

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 09(వాయిస్ టుడే): ఏబీవీపీ కరీంనగర్ పట్టణ నూతన కార్యదర్శిగా డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న బామండ్ల నందును జిల్లా ప్రముఖ్ కత్తి శ్రీకాంత్, జిల్లా సహ ప్రముఖ్ రాచకొండ గిరిబాబు ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ జాతీయ విద్యార్థి సంస్థ ఎంతో మంది విద్యార్థుల సమస్యల పట్ల నిరంతర స్పందిస్తూ విద్యార్థులను కళాశాల యజమానులను సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకొస్తూ విద్యార్థుల లోపల జాతీయ భావాలను పెంపొందించే దిశగా అనేక రకాల ఉద్యమాలు చేస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం నేడు దేశంలో ప్రపంచవ్యాప్తంగా ఏదైనా ఉంది అంటే అది కేవలం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని వారు తెలియజేశారు. సమ సమాజ నిర్మాణం కోసం దేశంలో ఎక్కడా సమస్య వచ్చిన నిరంతరం స్పందిస్తూ విద్యార్థి లోకాన్ని ఏకతాటిపైకి తీసుకొస్తూ ఈ దేశం నాది ఈ సమాజం మనది అంటూ నేటి విద్యార్థి నేటి పౌరుడు అనే ఒక ఎలాంటి సమస్య వచ్చినా ముందుగా స్పందిస్తున్నటువంటి విద్యార్థి సంఘం ఏబీవీపీ అని వారు కొనియాడారు. లక్షలాదిమంది జాతీయ వాదులను తయారు చేస్తూ విద్యారంగ సమస్యల్లో స్కాలర్షిప్స్ ఫీజు నెంబర్స్ మెన్స్ ఉద్యోగ అవకాశాల విషయంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి మొండి వైఖరిని నిరంతరం ఎత్తు చూపుతూ విద్యార్థులను వాళ్ళ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తూ హాస్టల్లో మౌలిక వసతులు విషయాలలో మధ్యాహ్న భోజన పథకాలలో యూనివర్సిటీ సమస్యల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ స్కూలు విద్య నుంచి మొదలుకొని యూనివర్సిటీ స్థాయి విద్య వరకు మారుమూల గ్రామం నుంచి వచ్చి చదువుకునే ప్రతి నిరుపేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంలో ఎంతో కృషి చేస్తున్న విద్యార్థి సంఘం నేడు ఏబీవీపీ అని దానిలో మనమందరము భాగస్వామ్యం కావడం ఎంతో గర్వకారణం అని వారు తెలియజేశారు. ఈ నగర కమిటీలో బాధ్యతల్లో ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, విభాగ్ కన్వీనర్ అజయ్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ మల్యాల రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసాల విష్ణు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

కేబుల్ బ్రిడ్జిపై షోల వల్ల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి

వాహనాల రద్దీ వన్ వే వల్ల ప్రమాదాల భారిన పడుతున్నారు

మంత్రి గంగుల కమలాకర్ బాధ్యత వహించి ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలి

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్

కరీంనగర్ టౌన్,అక్టోబర్ 09(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణ బైపాస్ రోడ్డు లో నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జ్యోతి,సౌజన్య కుటుంబ సభ్యులను ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఓదార్చి కుటుంబ సభ్యుల ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వీకెండ్ మస్తీ పేరు మీద కేబుల్ బ్రిడ్జి మీద చేస్తున్న కార్యక్రమాల వల్ల వాహనాల రద్దీ పెరిగిందని రోడ్లు వన్ వే చేయడం వల్ల తిరిగి వెళ్లాల్సి వస్తుందని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిన్న జరిగిన ప్రమాదంలో మరణించిన జ్యోతి,సౌజన్య మరణానికి మంత్రి గంగుల కమలాకర్ బాధ్యత వహించాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అర్ధ రాత్రి వరకు కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనక్షేత్రం
హైదరాబాద్
మంగళవారం, 10 అక్టోబరు, 2023

ఎం ఎల్ ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శ

నర్సంపేట(వాయిస్ టుడే): పనికర గ్రామంలో నిన్న ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో చనిపోయిన బండారు పవన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి కుటుంబానికి 10,000 రూపాయలు ఒక క్వింటా బియ్యం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, PACS చైర్మన్ మారం రాము, నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ అజయ్, దాసరి శీను,గ్రామ సర్పంచ్ విజయ మోహన్ రెడ్డి, గ్రామ ముఖ్య నాయకులు బండారు శ్రీహరి, ధనంజయ, కాశబోయిన మల్లయ్య, కుంట సుభాష్, కాశ బోయిన లక్ష్మణ్, చెరుకు సుధాకర్, చెరుకు లెనిన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారాంటీల ప్రచారం

నర్సంపేట(వాయిస్ టుడే): నర్సంపేట ఒకటవ కౌన్సిల్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు గడపగడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పతి గడపకు పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదు లక్షల ఇందిరా ఈ ల్లు ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కిం పత్తి నెల 2500 స్కీము 500 కు ఈ వంట గ్యాస్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ రైతులకు ఏకాకాలంలో 2 లక్షల రుణమాఫీ రైతుకు ప్రతి ఎకరాకు 15000 రూపాయలు రైతుకు పెట్టుబడి వ్యవసాయ కూలీలకు ప్రతినెల 1000 రూపాయలు వృద్ధులకు పతినెల 4000 ఈ స్కీములన్ని ప్రజలకు వివరిస్తుంటే ఈ టీఆర్ఎస్ రక్ష స పాలన పోవాలి కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం రావాలి పేదలకు విద్యార్థులకు యువకులకు వికలాంగులకు అన్ని వర్గాలకు న్యాయం జరుగుద్దని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లాఓబీసీ చైర్మన్ ఓర్స్ తిరుపతి కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ ఫోటో వాది ఎక్స్ కౌన్సిలర్ లక్కాస్ రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ బాబా 13వ వార్డు ఎక్స్ కౌన్సిలర్ మురళి పట్టణ అధ్యక్షురాలు నూనె పద్మ గారు పద్మా బాయ్ గారు తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ ఘన నివాళి

గుదిమళ్లలో కాన్సిరాం వర్ధంతి వేడుకలు

ఖమ్మం రూరల్: బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 17వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలో గుదిమళ్ళ గ్రామంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి నాగేశ్వరావు మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయాలలో పెను రాజకీయ సంచలనాలు సృష్టించి మనువాద ఆధిపత్య పార్టీలకు వణుకు పుట్టించిన వ్యక్తి బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షిరాం అన్నారు. సమాజంలో ఉన్న అధికశాతం బహుజనుల కొరకు ఒక పార్టీని పెట్టి ఆ పార్టీ ద్వారా ఎన్నడు అసెంబ్లీ, పార్లమెంట్ లోకి వేళ్ళని కులాలను బహుజన్ సమాజ్ పార్టీలో సీట్లు ఇచ్చి గెలిపించి పార్లమెంటు అసెంబ్లీలకు పంపడం జరింగ్దన్నారు. బహుజన మహాపురుషుల సిద్ధాంతాలను బోధిస్తూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు గురించి బహుజన సమాజానికి తెలియజేసి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి కుమారి మాయావతి ముఖ్యమంత్రిని చేసిన గొప్ప నాయకుడు కాన్సిరం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం కోసం కాన్షిరాం పని విధానంలో కార్యకర్తలు అందరూ పని చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సైదులు, కిరణ్, రవి, సుధాకర్ నాగేశ్వరరావు, సుభాష్, కోటయ్య, ముక్తేశ్వరావు, సితారములు, నవీన్, దశరద్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించండి

ఈ.ఆర్.ఓ/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా..

అధికారులు, సిబ్బందికి ఎన్నికల నియమావళి పై అవగాహన

గ్రేటర్ వరంగల్ (వాయిస్ టుడే ప్రతినిధి): ఎన్నికల కమిషన్ నిబంధనలు(గైడ్ లైన్స్) ఖచ్చితం గా పాటించాలని ఈ.ఆర్.ఓ/ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి) అవగాహన పై అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ.ఆర్.ఓ. పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన 24 గం.లో బల్దియా పరిధి లోని నియోజక వర్గాల పరిధి లో గల ప్రభుత్వ విశ్రాంత గృహాలు, పాఠశాలలు, విద్యా సంస్థల పైన ఉన్న వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన జెండాలు, బ్యానర్లు, పోస్టర్ లు, పెయింటింగ్లు వెంటనే తొలగించాలని, పరకాల నియోజక వర్గానికి చెందిన 3 డివిజన్ లు, వర్ధన్నపేట కు చెందిన 13 డివిజన్ లు వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లో మొత్తం డివిజన్ లు బల్దియా పరిధిలోకి వస్తాయని, కోడ్ అమలులోకి వచ్చిన 48 గం.లో పబ్లిక్ స్థలాలు, పార్క్ లు, సమావేశ స్థలాల్లో పార్టీలకు చెందిన రాతలు, పెయింటింగ్స్ గోడలపై ఉంటే వెంటనే సున్నం వేయించాలని ముఖ్య అరోగ్యాధికారి, శానిటరీ సూపర్ వైజర్ లు సమన్వయం చేస్తుకొంటు అట్టి రాతలు తొలగించేలా చూడాలని, 72 గం.లో పబ్లిక్ స్థలాల్లో, ప్రైవేటు ప్రాపర్టీస్, అపార్ట్మెంట్ లు, సూపర్ మార్కెట్ లు,షాపింగ్ మాల్స్, ప్రైవేటు పాఠశాలల పై రాజకీయ పార్టీలకు చెందిన సమాచారం తొలగించాలని, బిల్ కలెక్టర్లు, శానిటరీ సూపర్ వైజర్ లు, శానిటరీ జవాన్ లు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు యూనిట్ గా ఏర్పడిన ఇందులో ఆర్. ఐ.లు, ఆర్.ఓ.లు కూడా ఉంటారని ఇందులో టి.పి.బి.ఓ.లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని వీరిపై అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, డిప్యూటీ కమిషనర్ ల పర్యవేక్షణ ఉంటుందని, ఎన్నికల నియమావళి అమలు సందర్భం లో క్షేత్ర స్థాయిలో సమస్యలు ఎదురైతే అధికారులను సంప్రదించాలని, ఎన్నిల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత ఈ.సి.ఐ. నియమావళి ప్రకారం ఉద్యోగులు, బల్దియాలో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల సిబ్బంది పార్టీల కండువాలు, జెండాలు ధరించడం, ఎన్నికల సమావేశాల్లో, ర్యాలీల్లో పాల్గొనడం నిషిద్ధం అని ప్రదానంగా పారిశుధ్య సిబ్బంది, ఆర్.పి.లకు అధికారులు అవగాహన కలిగించి పాల్గొనకుండా చూడాలని, ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని ఈ.ఆర్.ఓ అన్నారు. బిల్ కలెక్టర్, ఆర్.ఐ లు, ఆర్.ఓ లు, డిప్యూటీ కమిషనర్లు పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఇంజనీరింగ్ అధికారులు అగ్రిమెంట్ పూర్తి అయి, టెండర్ ప్రక్రియ పూర్తి అయి గ్రౌండ్ ఐన అభివృద్ధి పనులు కొనసాగించాలని వీటికి సంబంధించిన పూర్తి సమాచారంను ఎస్.ఈ.లు తనకు అందజేస్తే డేటా బేస్ ద్వారా ఎన్నికల సంఘానికి నివేదించడం జరుగుతుందని, ఎన్నికల నిబంధన ప్రకారం ఎలాంటి సింగిల్ యుజ్ ప్లాస్టిక్ వినియోగించ కూడదని, ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే పెనాల్టీ విధించబడుతుందని ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ. అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఎస్.ఈ.లు కృష్ణ రావు,ప్రవీణ్ చంద్ర, సి.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రెటరీ విజయ లక్ష్మి, డి.ఎఫ్.ఓ. శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, హెచ్.ఓ. రమేష్, టి.పి.ఆర్.ఓ. రాజేష్ కుమార్, డి.సి.పి. ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకునే జిమ్మేదారి నాది

- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

(వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో)

ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ నాయకత్వనా ఎమ్మెల్యే నరేందర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నేడు కాంగ్రెస్ మరియు బీజేపీ నుండి 13వ డివిజన్ యూత్ నాయకులు దేవర విజయ్ కుమార్ చిన్నచింతం రాజేష్,దడిగల దేవకృష్ణ రెడ్డి,మన్నాటి శేఖర్,దాయిధ ఇమన్యుయల్,సమియల్ రాజ్,నిల్సన్,సిద్దు,హరీశ్,కూతటి సందీప్(గని),కొత్తకొండ ఆదిత్య,వెంకట్ రమేష్,పృథ్విదర్ రెడ్డి తో పాటు సుమారు 50మంది యూత్ నాయకులు ఏకశిలా కాలనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో వారందరు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ... అభివృద్ధిలో బాగంగా జిల్లా కేంద్రం,నూతన కలెక్టరేట్,బస్ స్టేషన్,మెయిన్ రోడ్లతో పాటు అంతర్గత సిసి రోడ్లు పూర్తి చేసి ఉద్యోగ ఉపాది అవకాశం కోసం ప్రయత్నాలు మొదలుపెట్టడం జరిగిందన్నారు అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో మన తలాపున మెగా టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేసి ఇప్పటికే మూడు కంపెనీలు ఏర్పాటు చేయడం జరిగింది. తనకు అవకాశం ఇచ్చిన 5సంవత్సరాలలో వ్యవధిలో రెండు సంవత్సరాలు కరోనాలొ పోయిందని మిగిలిన ఈ కొద్దీ కాలంలోనే కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే అన్నారు. కరోనా సమయంలో తనకు సాధ్యమైనంత మేర రేషన్ పంపిణీ చేయిస్ ప్రజలకు కాపాడుకోవడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికలు రాగానే చాలా మంది వస్తారు కల్లబొల్లి మాటలు చెప్పి మనల్ని మభ్యపెట్టడానికి చూస్తారని మోసపోవద్దని ఇంనేడ్లు పరిపాలించింది వారేనని ఇంనేడ్లు ఎం చేయడం చేతగాని వారు ఇప్పుడేం చేస్తారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇంనేడ్లు ప్రజలకు కనిపించని నేడు నాయకులమని చెప్పుకునే వాళ్ళు ఒకరు వర్ధన్నపేట ఒకరు గీసుగొండ వాళ్ళని వారికి మన బాధలు ఎం తెలుస్తాయన్నారు ఇక్కడ పుట్టి ఇక్కడ పెరిగిన తనకు ఇక్కడ పరిస్థితి ఇక్కడి స్థితిగతులు తనకు బాగా తెలుసని అందుకే గొప్పగా అభివృద్ధి చేస్తున్నామన్నారు

ఒక్కసారి తనకు ఓటేస్తే వరంగల్ రూపురేకలు మార్చమని మొన్న కెటిఆర్ వచ్చినప్పుడు కంపెనీ కావాలని ఆడగాము ఎన్నికలు అయిపోయిన తరవాత రెండు కంపెనీలు నెలకొల్పి ఉపాది కల్పిస్తామని వారు తెలిపారన్నారు. నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నాం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి గొప్పగా ఉపాది దొరుకుతుంది. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ డివిజన్ సుమారు 180 గృహలక్ష్మీ,డబల్ బెడ్ రూమ్స్ రాబోతున్నాయన్నారు. తాను మేయర్, ఎమ్మెల్యే అనే హోదాతో ఎప్పుడు గర్వంగా లేనని ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ వాళ్లకు 11సార్లు,55ఏండ్లు అవకాశం ఇస్తే అజంజాహి మిల్స్,తోళ్ల పరిశ్రమ అమ్ముకున్నారు మనకు ఉపాది లేకుండా చేశారన్నారు. మనం గొప్పగా బతకాలని ఉచిత వైద్యం , మంచి విద్య సిఎంరిలీఫ్ ఫండ్,పండుగలకు బట్టలు,బిసి బంధు దళిత బంధులా ఒక ఇంటి పెద్ద తండ్రిలా మన గురించి ఆలోచించే గొప్ప నాయకులు కేసీఆర్ అన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక కేసీఆర్ ఆశీర్వాదంతో దేశాయిపేట,పోచంమైదాన్,చౌరస్తా మిగతా రోడ్లు అన్ని పూర్తి చేసింది తానే అని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకునే జిమ్మేదారి తనదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ జోషితో పాటు డివిజన్ అధ్యక్షులు యాకుబ్, షాదీఖాన చేర్మెన్ ఆజం,ఏకశిలా కాలనీ అధ్యక్షుడు కంభంపాటి వెంకటేషర్లు,సెక్రటరీ ఇమన్యుయల్, కంభంపాటి కుమార్,సోలేటి విజయ్,రాజేందర్ సింగ్, ఆసీఫ్, హిజాజ్, వహిద్, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా మేరు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ లోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియం లో సోమవారం నాడు జరిగిన వరంగల్ జిల్లా మేరు సంఘం సమావేశంలో (2023-2026) సంవత్సరాలకు గాను వరంగల్ జిల్లా మేరు సంఘం నూతన కమిటీని జిల్లాలోని 13 మండలాలు,4 పట్టణాల మేరు సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అడుహాక్ కమిటీ కన్వీనర్ ,రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు తాళ్ల సంపత్ కుమార్ మేరు,కర్నె రవీందర్ మేరు జిల్లా ఎన్నికల అధికారి గూడూరు బాలాజీ మేరు లు ప్రకటించారు.

వరంగల్ జిల్లా అధ్యక్షులుగా పెండ్యాల హరిప్రసాద్ మేరులి (నెక్కొండ), ప్రధాన కార్యదర్శి గా దోమకొండ శ్రీనివాస్ మేరు (వర్ధన్నపేట),కోశాధికారి గా రామగిరి యాదగిరి స్వామి మేరు(నర్సంపేట) ఉపాధ్యక్షులుగా పొడిశెట్టి సుభాష్ మేరు (సంగె0), రామగిరి నాగరాజు మేరు (నర్సంపేట టౌన్),కొత్తకొండ విద్యాసాగర్ మేరు (నెక్కొండ టౌన్),నందగిరి రజనీకాంత్ మేరు (ఖానాపురం),పెండ్యాల శ్రీధర్ మేరు (పర్వతగిరి), కార్యదర్శులు%స్త్ర% గట్ల కృష్ణ

మేరు (చెన్నారావుపేట), సంగ సంజీవ మేరు (ఖిలా వరంగల్), రామగిరి యాదగిరి మేరు (రాయపర్తి), అడప నర్సింగరావు మేరు (నల్లబెల్లి), దీకొండ యుగంధర్ మేరు (వర్ధన్నపేట టౌన్), నిర్వహణ కార్యదర్శులుగా నన్నే రాజు మేరు (దుగ్గొండి),గూడూరు భాస్కర్ మేరు (ఖిలా వరంగల్),రామగిరి గురునాద్ మేరు (గీసుగొండ), సోమ శివకుమార్ మేరు (వరంగల్),కర్నె రవీందర్ మేరు (వరంగల్ సిటీ) అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

ఈ సమావేశం లో రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు శ్రీ తాళ్ల సంపత్ కుమార్ మేరు నూతన0గాఎన్నికైనా జిల్లా మేరు సంఘం కమిటీ కి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ మేరు కులస్తులు తమ కుల వృత్తి అయిన టైలర్ పని పై ఆధారపడి బీదరికం లో జీవిస్తున్నారని,జిల్లాలో దరఖాస్తు చేసుకున్న మేరు కులస్తులందరికి బిసి బంధు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే 50 సంవత్సరాల వయసు నిండిన మేరు కులస్తులకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని, ఉచితంగా జుకి,పెద్దమేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ స్కూల్స్, గురుకుల పాఠశాల లలోని విద్యార్థుల కు యూనిఫామ్ కుట్టు పనిని స్థానిక మేరు సంఘాలకే ఇవ్వాలని ,వరంగల్ టెక్స్ టైల్ పార్క్ లో మేరు కులస్తులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించాలని,మేరు కులస్తులను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు శ్రీ పెండ్యాల హరిప్రసాద్ మేరు మాట్లాడుతూ నేను జిల్లా అధ్యక్షుడు గా ఉన్న ప్యానల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న వరంగల్ జిల్లాలోని అన్ని మండల,పట్టణ మేరు సంఘం కమిటీలకు కృతజ్ఞతలు తెలిపుతూ, జిల్లా లో మేరు కులస్తుల సమస్యల పరిష్కారం కొరకు అందరికి అందుబాటులో ఉండి పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అడు హాక్ కమిటీ కన్వీనర్ కర్నె రవీందర్ మేరు వివిధ మండల,పట్టణాల మేరు సంఘం అధ్యక్షులు సోమ మధు,ఓడపెల్లి వీరన్న,పొడిశెట్టి సుధాకర్,పెండ్యాల శ్రీనివాస్, కీర్తి వెంకటేశ్వర్లు, రామగిరి రవికుమార్,కీర్తి సారంగ పాణి, పెండ్యాల యాదగిరి, కీర్తి యాదగిరి,గట్ల వేణు,నన్నే రవి,మునిగాల సత్యనారాయణ,ఓడపెల్లి చందర్ రావు, ఓడపెల్లి గోవర్ధన్,గట్ల సుదర్శన్,బొమ్మిదేని నారాయణ, గట్ల రాంబాబు మేరు సంఘం నాయకులు గట్ల రజినీకాంత్, కొత్తకొండ గణేష్,కీర్తి వేణు, గట్ల శ్రీనివాస్, కీర్తి బాబురావు,కర్నె వాసుదేవ్,సోమ లక్ష్మి, మొలుగూరు వెంక టేశ్వర్లు, రామగిరి సతీష్,కీర్తి రవిచంద్ర,గూడూరు సత్యం, పెండ్యాల సత్యం, గట్ల వరుణ్, సంగ నరేష్,గంగాపురం ప్రకాష్,కర్నె రాజు, పెండ్యాల పెరుమాళ్, రాయబారపు కిరణ్,గూడూరు సాంబమూర్తి, గట్ల దిలీప్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తాళ్ల సంపత్ తెలిపారు.

సూక్ష్మ రూపంలో నగరాభివృద్ధి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ (వాయిస్ టుడే): గ్రేటర్ వరంగల్ మహా నగరంలో జరిగిన అభివృద్ధి సూక్ష్మ రూపంలో ఉండేసరికి బూతద్దాలతో వెతికినా కనిపించడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఇంటింటికి బిజెపి ప్రతీ ఇంటికి మోదీ కారుక్రమంలో భాగంగా సోమవారం 34వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు సామల నిరంజన్, 35వ డివిజన్ అధ్యక్షులు ఇనుముల అజయ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుసుమ సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని శివనగర్ లో అసంతృప్తిగా నీటితో నిలిచిన నాలాల్లో పేవర్ పడవలను వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన తూర్పు ఎమ్మెల్యే నరేందర్ నీ ఇంటి ముందే ఏడాదిగా అండర్ డ్రైనేజి పనులు ఎందుకు నిలిచి పోయాయాని ప్రశ్నించారు. చిన్న చిన్న వర్షాలకే నీ ఇంటితో పాటు 33,34 డివిజన్లలో వందల కొద్ది ఇండ్లు ఎందుకు నీట మునుగు తున్నాయని అన్నారు. నువ్ చేసిన అభివృద్ధి పేపర్లపైనే కనిపిస్తదా సూక్ష్మ రూపంలోనే కాదు బూతద్దాలు పెట్టి వేదికినా కనిపించిందా అని నీలదీశారు. అభివృద్ధి అంటే పోలీసుల పహారాలో సంక్షేమ పథకాలు కార్యకర్తలకు అనుచరుకు పంచుకోవడం కాదు అసలు లబ్దిదారులకు అందాలని అన్నారు. నువ్వు కొట్లాడి తెచ్చిన మూడువేల కోట్ల రూపాయల అభివృద్ధి ఎక్కడ చేసావో ప్రతీ పక్షాలకు చెప్పక పోయినా పర్వాలేదు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు భా హిరంగంగా శ్వేత పత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కనీసం రాబోయే ప్రభుత్వాలకు దొరక కుండానైనా ఆడిట్ లో సర్దుబాటు చేసుకో లేకుంటే ప్రజల తిరుగుబాటుతో ముల్లె మూట సర్దుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని హెచ్చరించారు.

హాస్పిటల్ వార్షికోత్సవం శుభ సందర్భంగా హెల్త్ క్యాంప్

సూర్యాపేట ,అక్టోబర్ 9 (వాయిస్ టుడే బ్యూరో)హెల్తిపై హాస్పటల్లో జమ్మిగడ్డ,సూర్యాపేట నందు అక్టోబర్ 10వ తేదీన డాక్టర్ ఫీజు లేకుండా ఉచితంగా అన్ని రకముల వ్యాధులు చూడబడును.

హెల్తీ ఫై హాస్పటల్ లో మంచి అనుభవం ఉన్న డాక్టర్లు వీణ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్, న్యూరో సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ , సర్జికల్ ఆంకాలజీ, యూరాలజిస్ట్, నెఫ్రాలజీ డాక్టర్ల చేత దీర్ఘకాల వ్యాధులు, జ్వరం, డెంగ్యూ , కడుపునొప్పి , అధిక బిపి, షుగర్ (డయాబెటిక్) పాము కాటు , పాయిజన్ కేసులు తల తిరగడం నడుము నొప్పి,మోకాళ్ళ నొప్పులు, వెన్నుపూస నొప్పి, నరముల బలహీనత, కిడ్నీకి సంబంధించిన వ్యాధులు, క్యాన్సర్ సమస్యలు గర్భిణీ స్త్రీల సమస్యలు చూడబడును. అవసరం ఉన్నవారికి ఉచిత ఎక్స్-రే తీయబడును. అన్ని రకముల టెస్టులపై 25% నుండి 50% వరకు రాయితీ ఇవ్వబడును. 24గంటలు అందుబాటులో ఉన్న హాస్పిటల్. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సౌకర్యం కలదని నిర్వాహకులు" వాయిస్ టుడే ప్రతినిధి"కి తెలిపారు.

బంజారాహిల్స్ ఇన్స్పెక్టర్ నరేందర్‌పై సస్పెన్షన్ వేటు.. అవినీతి ఆరోపణల నేపథ్యంలో నరేందర్ పై సస్పెండ్. బంజారా హిల్స్ నూతన ఇన్స్పెక్టర్గా పోలిశెట్టి సతీష్ నియామకం.

ఫెయిల్యూర్ సర్కారుకు మరో అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేము..!

- **ఇచ్చిన నోటిఫికేషన్లు ఎన్ని భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని...?**
- **9ఏండ్ల పాలనలో సబ్బండ వర్గాలను మోసం చేసిన కేసీఆర్.**
- **నీరటి రామ్ ప్రసాద్ పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు**

తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలను మోసం చేసి 2సార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కి పార్టీ ని నమ్మడానికి సిద్ధంగా లేమని "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ అన్నారు. సోమవారం రోజున జన్నారం మండల కేంద్రంలో నాయకుల సమావేశం లో పాల్గొన్న ఆయన ఈ సంధర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సర్కార్ కారు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు, అసలు రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలు ఎన్ని వేసిన నోటిఫికేషన్లు ఎన్ని, భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని అని పార్టీ నాయకులను ప్రశ్నించారు, మన నుండి వేరుపడి ఉన్న పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే 3 సార్లు దాదాపుగా గ్రూప్ 1పోస్టు భర్తీ చేస్తే ఒక్కటే నోటిఫికేషన్ ని 3సార్లు రద్దు చేసే దౌర్భాగ్యం మన రాష్ట్రంలో ఉంది అని అన్నారు, విద్యార్థులు, నిరుద్యోగులను, రైతులను, కార్మికులను ఇలా సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తున్నాం అంటూనే సబ్బండ వర్గాలను కేసీఆర్ కుటుంబం నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అదే విధంగా ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి గురించి స్వయంగా రాష్ట్ర మంత్రి వర్యులు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు ఈ మధ్య నిర్మల్ లో జరిగిన సభలో మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి జరుగలేదు, తన తమ్ముడు జూన్సన్ నాయక్ ని గేలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెప్పడం చాలా అన్యాయం అని, కేవలం నివాళ్ల కోసం ని కుటుంబ సభ్యుల కోసం మాత్రమే నిధులు ఇస్తావా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరి అభివృద్ధి కోసం పక్షపాతం లేకుండా నిధులను కేటాయించే బాధ్యత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నీకు లేదా అని ప్రశ్నించారు, ఇంటి ఇంటికి తిరిగి 9ఏండ్ల పాలనలో వారి వైఫల్యాలను ఎత్తి చూపుతూ మరోసారి అధికారంలోకి రాకుండా పోరాడుతామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహేష్, రంజిత్, వాసు, వంశీ,బాలు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మునగాల, అక్టోబర్ 09 (వాయిస్ టుడే) విజయరాఘవపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్. గ్రామంలో పల్లె ప్రగతిలో రూపుదిద్దుకున్న పబ్లిక్ పార్క్ లో గదుల నిర్మాణం, సీసీ రోడ్డు శంకుస్థాపన, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెబల్లె యశోద రమేష్, ఉప సర్పంచ్ గుండు లింగారావు పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్ వార్డు నెంబర్లు గోదేశి కోటయ్య, పస్తం వెంకటేష్,రెమిడాల అనూష, కోఆప్షన్ నెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సోమపంగు సైదులు, గ్రామ పెద్దలు గుండు నరసయ్య, సుంకర రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఉత్తం నిధులతో రేపాలలో సిసి రోడ్డుకు శంకుస్థాపన

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వరికేల రమేష్

మునగాల, అక్టోబర్ 9(వాయిస్ టుడే) నల్గొండ ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి నిధులతో సోమవారం మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామం 10వ వార్డు ఎస్.సి కాలనీలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వరికెల రమేష్ చేతుల మీదుగా సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.... నల్లగొండ ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి నిధుల నుండి 4 లక్షల రూపాయలతో సిసి రోడ్డు సుమారు 180 మీటర్లు పొడవు అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ.. సీసీ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి రమణ, ఉపసర్పంచ్ గండు జ్యోతి, వార్డు మెంబర్ మెరుగు హరిప్రియ, చిట్యాల మోహన్ రెడ్డి,చిట్యాల నర్సిరెడ్డి. రావులపెంట సతీష్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మీడియా వాహనాల గుర్తింపు కార్డులకు పంపిణీ సమావేశంలో డి.ఎస్.పి ప్రకాష్

- **సమాజంలో మీడియా సేవలు అత్యంత కీలకం**
- **ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం లో మీడియా సహకరించాలి**
- **తప్పుడు సమాచారాలపై వాట్సాప్ అడ్మిన్లు అప్రమత్తంగా ఉండాలి**
- **ప్రభుత్వ యంత్రాంగానికి సమాజానికి వారదులు మీడియా ప్రతినిధులు**
- **మీడియా విధి నిర్వహణకు పోలీస్ సహకారం ఉంటుంది**

సూర్యాపేట /కోదాడ: అక్టోబర్ 9(వాయిస్ టుడే బ్యూరో) సమాజంలో మీడియా సేవలు అత్యంత కీలకమైనవని కోదాడ డిఎస్పి ప్రకాష్ అన్నారు. ఆదివారం కోదాడ మార్కెట్ కమిటీ అతిథి గృహంలో మీడియా వారి వాహనాల గుర్తింపు కార్డుల పంపిణీకి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఎన్నికలు సమ్మెపిసునా తరుణంలో మీడియా బాధ్యతలు అత్యంత కీలకమైన అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేయడంలో మీడియా పాత్ర ఎంతో ఉందన్నారు. మీడియా వారి విధి నిర్వహణలో పోలీస్ వారి సహకారం ఉంటుందన్నారు వాట్సాప్ గ్రూపులో శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే తప్పుడు సమాచారాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు మత్తు పదార్థాలు గంజాయి ఇతర మాదకద్రవ్యాలు అక్రమంగా దబ్బు రవాణా తదితర అంశాలపై పోలీసు నిఘా పెంచామన్నారు ఇటువంటి కార్యకలాపాలపై మీడియా పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారంగుల అంజన్న గౌడ్ మాట్లాడుతూ మీడియా సేవలకు పోలీసుల సహకారం ఉండాలన్నారు సమాచార సేకరణకు వెళ్లే మీడియా ప్రతినిధులకు పోలీసుల ద్వారా ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణలో పోలీస్ యంత్రాంగానికి మీడియా సహకారం అందిస్తామన్నారు అనంతరం డిఎస్పిని ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, యూనియన్ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడమర్తి గాంధీ, సీనియర్ జర్నలిస్టు పల్లా రామకృష్ణ,వెన్నబోయిన పూర్ణచంద్రరావు, సైదులు, వెంకటనారాయణ, లక్ష్మణ్, సురేష్, భద్రం వెంకన్న, గోపి,వేణు, సత్య రాజు, శేఖర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలతో సంబంధం లేకుండా దళిత బంధు అర్హులకు ఇవ్వాలి..

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి...

సూర్యాపేట, అక్టోబర్ 9 (వాయిస్ టుడే బ్యూరో) జిల్లాలో రాజకీయాలతో సంబంధం లేకుండా దళిత బంధు అర్హులకు ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో అనరులకు దళిత బందు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అందరికీ దళిత బంధు ఇవ్వాలని పాలకీడు మండలం బొత్తలపాలెం హనుమయ్య గూడెం,గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామాలకు చెందిన దళితులు కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,అడిషనల్ కలెక్టర్ ప్రియాంక కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ కార్యకర్తలకి ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. నిరుపేదలు ఎలాంటి ఆధారం లేని వారికి దళిత బంధు ఇవ్వడం లేదన్నారు. దళిత బంధువులో జరిగిన అవినీతి అక్రమాలపై స్వచ్ఛందంగా తాసిల్దార్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన పట్టించుకోవడం లేదన్నారు దళిత బంధు కోసం ప్రభుత్వ విడుదల చేసిన జీవో ప్రకారం ఆన్లైన్లో దరఖాస్తులు తీసుకొని జిల్లా కలెక్టర్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలని నియమ నిబంధనలు ఉన్న ఆ విధంగా జరగడం లేదన్నారు ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. యూనిట్ల మంజూరు లబ్ధిదారుల ఎంపికలు అనుసరిస్తున్న విధానాల మూలంగా దళితుల మధ్య వైషమ్యాలు పెరుగుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని దళిత బంధు లబ్ధిదారులను అర్హులను ఎంపిక చేయాలని అనరుల పేర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళితులు వెంకటేశ్వర్లు,సందీప్,సతీష్, మాధవి,నీరజ,మధు,నరేష్, వెంకన్న,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం...

డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపు...

సూర్యాపేట ,అక్టోబర్ 9(వాయిస్ టుడే బ్యూరో) ప్రపంచ విప్లవ కారుడు, క్యూబా విముక్తి యోధుడు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రపంచ ప్రజల విముక్తి కోసం క్యూబాలో సాయుధ పోరాటంతో విప్లవాన్ని సాధించిన చేగువేరా నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తారని, ఆయన పోరాట మార్గంలో యువత మరిన్ని పోరాటాలు నిర్వహించాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారు.

సోమవారం సూర్యపేట జిల్లా కేంద్రంలోని ఎం వి ఎన్ భవన్ లో చేగువేరా వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కోట రమేష్ మాట్లాడుతూ సామ్రాజవాద, పెట్టుబడుదారి వ్యవస్థపై విరోచితమైన పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడు చేగువేరా అని అన్నారు. క్యూబా దేశంలో బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛ కోసం పోరాడిన చేగువేరా ఉద్యమ స్ఫూర్తి నేటి విద్యార్థి యువత కొనసాగించాలన్నారు. సాయుధ ఉద్యమమే మార్గమని నమ్మి ఉద్యమాలు నడిపిన విప్లవకారుడు చేగువేరా అని పిలుపునిచ్చారు. పాలకులు నేడు విద్యార్థి, యువత హక్కులను కాలరాస్తున్నయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చేస్ఫూర్తితో విద్య ఉపాధి అవకాశాలపై పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేటికీ సామ్రాజ్యవాదం ప్రపంచంపై ఆధిపత్యం కొనసాగిస్తుందని దానికి వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు.నేటి యువతరం తమ హక్కుల కోసం పోరాడకుండా, ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా దృష్టి మళ్లించే విధంగా చెడు వ్యసనాలు, చెడు అలవాట్లు, డ్రగ్స్, మద్యం వంటివి అలవాటు చేస్తూ యువత మెదళ్లను కలుషితం చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా దానికి వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చిన ప్రపంచ విప్లవకారుడు చేగువేరా స్ఫూర్తిని కొనసాగిస్తూ, యువతరం మరిన్ని సమరశీల పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు దోసపాటి గణేష్,సురేష్,రాంబాబు లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి సోనియాగాంధీకి గిప్టుగా ఇస్తా

నిజాంబాద్ (వాయిస్ టుడే అక్టోబర్9) :నిజాంబాద్ జిల్లా మాజీ సర్పంచ్ ఫోరం సంఘ అధ్యక్షుడు మరియు ఆర్మూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోర్త రాజేందర్ నేడు ఆర్టీసీ బస్సులో మాణిక్ బండారు నుండి మాట్లూరు వరకు బస్సులో ప్రయాణిస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రయాణికులకు వివరించడం జరిగింది. అలాగే వారితో కొద్దిసేపు రాష్ట్ర పాలన పరిస్థితుల గురించి చర్చించారు. ఇందులో భాగంగా కొందరు మహిళలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు సంతోషంగా ఉంటారని అన్ని రకాల పథకాలు ప్రజలకు చేరుతాయని కానీ బి .ఆర్ .ఎస్ ప్రభుత్వం నాయకులు తమ వారికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని తమ అభిప్రాయాన్ని తెలిపారు. తమ ఓటు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడడానికి సోనియాగాంధీ ప్రకటించి మాట నిలబెట్టుకుందని ఆయన మహిళలు గుర్తు చేశారు. సోనియాగాంధీ ఈ ఆరు పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు అందించాలని ఆమె మేనిఫెస్టో తీసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని, గ్యాస్ సిలిండర్ను 500 రూపాయలకు అందిస్తుందని అలాగే ప్రతి నెల 2500 అందిస్తుందని ,గృహాలు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద గృహాలు కట్టిస్తుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి వచ్చే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేయడానికి చేతి గుర్తు ఓటు వేయాలని ఆయన కోరారు .ఆర్మూర్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి సోనియాగాంధీకి గిప్టుగా ఇస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.